## విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార తెలుగు దినపత్రిక 'సంక్షేమ సాక్షి' లో విలేకరులుగా పనిచేయుటకు అని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాల నుండి బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి

సెల్ : 9951813334

E.mail : sankshemasakshi@mail.com



# సంక్షేమ సాక్షి

తెలుగు దిన పత్రిక

Printed and Published From : Kurnool | ఎడిటర్ : కురువ శ్రీనువాసులు | బుధవారం 07 జనవరి, 2026 | సంపుటి : 3 / సంచిక : 107 / పేజీలు : 8 / వెల : రూ.2/-




### ఉచిత ఇసుక పాలసీని సమర్థంగా...

## అమలు చేయాలి

- ఇసుక తవ్వకం నుంచి రవాణా వరకు ఏపీ ఎస్ఎంఎస్ ద్వారా పూర్తిస్థాయి డిజిటల్ పర్యవేక్షణ తప్పనిసరి
- అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరి అని, ప్రజల సంతృప్తి ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి
- ఇసుక లభ్యత, సరసమైన ధరలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరుచుకోవాలి
- తూర్పుగోదావరి జిల్లాలో మైన్స్, జియాలజీ శాఖ పనితీరుపై కలెక్టరేట్ సమావేశమందిరంలో మంత్రి సమీక్ష

**రాజమహేంద్రవరం:** ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లాలో మైన్స్, జియాలజీ శాఖ పనితీరుపై కలెక్టరేట్ సమావేశమందిరంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇసుక తవ్వకం నుంచి రవాణా వరకు ఏపీ ఎస్ఎంఎస్ ద్వారా పూర్తిస్థాయి డిజిటల్ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అధిక

2

### పేకాట ఆడేందుకు అనుమతి

## ఇవ్వాలని పిటిషన్..

**హైకోర్టు సంచలన ఆదేశాలు..**

పేకాట ఆడేందుకు అనుమతి ఇవ్వాలంటూ పిటిషన్లు వేసిన మూడు క్లబ్‌లకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాక్ ఇచ్చింది. డబ్బులకు పేకాట ఆడటానికి వీల్లేదని, అలా ఆడితే కేసులు నమోదు చేయాల్సిందే అని తెలిపింది. ఇంతకూ పిటిషన్ వేసిన క్లబ్‌ల వాదన ఏంటి..? హైకోర్టు ఇచ్చిన స్పష్టత ఏంటి..?



ఇరుసుమండలో అదుపులోకి రాని

## బ్లోఅవుట్..!!

- కొనసాగుతున్న ఫైర్ ఫైటింగ్
- గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు
- రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి..
- బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు
- నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నాం..
- కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలను అదుపుచేసే యోచనలో ఉన్నట్లు చెప్పారు
- వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు...
- పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు

2 లో

### బ్లోఅవుట్ ప్రమాదం..

# సీఎం సమీక్ష..!!

- ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారు
- వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలి
- సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాలి
- మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలి
- మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలి
- అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలి
- భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో
- త్వరలో సమావేశం నిర్వహించాలి...: సీఎం చంద్రబాబునాయుడు

**అమరావతి:** బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను ఉన్నతాధికారులు ఆయనకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని.. వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా



తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ బ్లోఅవుట్‌లో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది సహా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి.. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నామని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు. మరో వైపు దిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లో అవుట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు అనే అంశంపై చర్చించి చర్యలుంటాయని నేతలు చెబుతున్నారు..




### బస్సులు లేకపోతే సామాన్యులెలా...

# ప్రయాణిస్తారు?

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణం
- కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది
- కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది
- ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలి
- బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోంది
- అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది
- ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది
- కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించింది
- కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది

2 లో



దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోన్న విషయం తెలిసిందే. దిల్లీలో వాయు కాలుష్యంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలా సులువని.. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌ను ఆదేశించింది. బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా

### మేం కొనుగోలు చేయం..

## నో చెప్పేసిన అంబానీ..

ప్రపంచంలోనే అతిపెద్ద శుద్ధి కర్మాగార సంస్థ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ జనవరిలో రష్యా నుండి ఎటువంటి ముడి చమురును కొనుగోలు చేయబోమని మంగళవారం స్పష్టం చేసింది. భారతదేశం చమురు కొనుగోళ్ల గురించి ప్రపంచ చర్చలు జరుగుతున్న సమయంలో ఈ నిర్ణయం వచ్చింది. జనవరిలో భారతదేశం రష్యన్ చమురు దిగుమతులు అనేక సంవత్సరాలలో కనిష్ట స్థాయికి చేరుకోవచ్చనే ఊహాగానాలకు రిలయన్స్ ఈ చర్య ఆజ్యం పోసింది. రష్యన్ చమురుతో నిండిన మూడు నౌకలు తమ జామ్‌నగర్ శుద్ధి కర్మాగారానికి వెళ్తున్నాయని మీడియా నివేదికలను తోసిపుచ్చుతూ రిలయన్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ "ఎ"లో ఒక ప్రకటన విడుదల చేసింది. గత మూడు వారాల్లో రష్యన్ చమురు సరుకులు తమ జామ్‌నగర్ శుద్ధి కర్మాగారానికి రాలేదని, ఈ నెల మొత్తం డెలివరీలు ఉండవని కంపెనీ స్పష్టంగా పేర్కొంది.

2

ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా చమురు కొనుగోళ్లు ఇలాగే కొనసాగితే వస్తువులపై దిగుమతి సుంకాలను మరింత పెంచవచ్చని హెచ్చరించారు. శిక్షగా అమెరికా ఇప్పటికే భారతీయ వస్తువులపై సుంకాలను 50%కి పెంచింది. భారతదేశం- అమెరికా ప్రస్తుతం వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయి. అమెరికన్ అసంతృప్తిని తగ్గించడానికి, ఒప్పందాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి భారత శుద్ధి కర్మాగారాలు తమ వ్యూహాన్ని మార్చుకుంటున్నాయని నమ్ముతున్నారు. వాషింగ్టన్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి న్యూఢిల్లీ రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే తక్కువ రష్యన్ చమురు కొనుగోళ్లను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.


యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?


**చమురు దిగుమతులు సగానికి పైగా తగ్గే అవకాశం:** 2022లో ఉక్రెయిన్ యు




ద్ధం మొదలైన తర్వాత భారతదేశం రష్యా చమురును భారీ తగ్గింపు ధరలకు

# మేం కొనుగోలు చేయం.. నో చెప్పసిన అంబానీ..

**(మొదటిపేజి తరువాయి)** కొనుగోలు చేయడం ప్రారంభించింది. ఇది పాశ్చాత్య దేశాలను ఆగ్రహానికి గురి చేసింది. కానీ పరిస్థితులు మారుతు న్నాయి. కఠినమైన అమెరికా, యూరోపి యన్ ఆంక్షలు చమురు సరఫరాలను




మందగించాయి. డిసెంబర్‌లో రష్యా చమురు దిగుమతులు రోజుకు 1.2 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయాయని, ఇది మూడేళ్ల కనిష్ట స్థాయి అని డేటా చూపిస్తుంది. ఇది జూన్ గరిష్ట స్థాయి (2 మిలియన్ బ్యారెల్స్) కంటే దాదాపు 40% తక్కువ. ఇప్పుడు రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీలు ఉపసంహరించు కున్నందున జనవరిలో ఈ సంఖ్య మరింత బాగా తగ్గే అవకాశం ఉంది.

**ఇప్పుడు రష్యన్ చమురును ఎవరు కొంటారు?..** రిలయన్స్ ఉపసంహరణతో రష్యన్ చమురు సరఫరాలు ఇప్పుడు ప్రధానంగా నయారా ఎనర్జీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (×ాజ), భారత్ పెట్రోలియం (ద్రూజా) వంటి ప్రభుత్వ యాజమాన్యంలోని శుద్ధి కర్మాగారాలకు పరిమితం అయ్యే అవకాశం ఉంది. యూరోపియన్ ఆంక్షల భయాల కారణంగా ఇతర సరఫరాదారులు వైదొలిగినందున నయారా ఎనర్జీకి పరిమిత ఎంపికలు ఉన్నాయి. ఈ ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలు ఈ విషయంపై ఇంకా అధికారికంగా వ్యాఖ్యానించనప్పటికీ, భారతదేశం చమురు కొనుగోలు విధానాలు ఇప్పుడు మారబోతున్నాయని ఖచ్చితంగా చెప్పవచ్చు.

## ఇరుసుమండలో అదుపులోకి రాని
# బ్లోఅవుట్..!!

**కొనసాగుతున్న ఫైర్ ఫైటింగ్**

**గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు**

**రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి..**

**బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు**

**నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నాం..**

**కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు**

**వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు...**

**పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు**

**మలికిపురం:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ బ్లోఅవుట్‌లో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది సహా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ టీమ్స్ రంగంలోకి దిగి.. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్నటితో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నామని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు. మరో వైపు దిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లో అవుట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు అనే అంశంపై చర్చించి చర్యలుంటాయని నేతలు చెబుతున్నారు.

### రూపాయికే లీటర్ పెట్రోల్.. రూ.100కే కారు ఫుల్ ట్యాంక్.. ఎక్కడో తెలుసా..?

ప్రపంచ రాజకీయాల్లో పెను సంచలనం చోటుచేసుకుంది. దక్షణ అమెరికాలోని చమురు సంపన్న దేశం వెనిజులాలో అమెరికా చేపట్టిన సైనిక చర్య ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు శనివారంకరాకస్‌లో అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ఆయనను న్యూయార్క్‌కు తరలించి మాన్హాటన్ ఫెడరల్ కోర్టులో హాజరుపరిచారు. డ్రగ్ ట్రాఫికింగ్, నార్కో-టెర్రరిజం వంటి తీవ్ర ఆరోపణలపై మదురో ఇప్పుడు అమెరికాలో విచారణను ఎదుర్కోబోతున్నారు.

**చమురు నిల్వలపై కన్ను.. సైనిక చర్య వెనుక మర్మం?** వెనిజులా ప్రపంచంలోనే అత్యధిక ఖనిజ చమురు నిల్వలు కలిగిన దేశంగా ప్రసిద్ధి చెందింది. ఈ దేశంలో సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయని అంచనా. సౌదీ అరేబియా కంటే వెనిజులాలోనే అత్యధిక చమురు నిక్షపాలు ఉన్నాయి. అయితే గత కొంతకాలంగా మదురో ప్రభుత్వంపై అమెరికా తీవ్ర ఆంక్షలు విధిస్తూ వచ్చింది. ప్రస్తుతం జరిగిన ఈ సైనిక చర్య ద్వారా వెనిజులాలోని అపారమైన ఇంధన వనరులపై నియంత్రణ సాధించడమే అమెరికా ప్రధాన లక్ష్యమని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఒక్క రూపాయికే లీటర్ పెట్రోల్..** భారతదేశంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 100 దాటుతుంటే, వెనిజులాలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. అక్కడ పెట్రోల్ ధర ఒక ఛాట్ కంటే తక్కువ. వెనిజులాలో సామాన్య ప్రజలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పెట్రోల్ ధర లీటరుకు కేవలం రూ. 1 నుండి రూ. 3 మాత్రమే. అక్కడ మీ బైక్ లేదా కారు ట్యాంక్ నింపడానికి కేవలం రూ. 50 నుండి రూ. 150 ఖర్చు చేస్తే సరిపోతుంది. అక్కడ రెండు రకాల రేట్లు ఉంటాయి. ఒకటి సామాన్యుల కోసం ఇచ్చే సబ్సిడీ ధర, రెండోది అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఉండే ప్రీమియం పెట్రోల్. ప్రీమియం పెట్రోల్ ధర కూడా భారత్‌తో పోలిస్తే చాలా తక్కువ. కేవలం రూ.42 మాత్రమే ఉంటుంది.

## బస్సులు లేకపోతే సామాన్యులెలా
# ప్రయాణిస్తారు?

**(మొదటిపేజి తరువాయి)** సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయపడింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించి.. తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది

## ఉచిత ఇసుక పాలసీని సమర్థంగా...
# అమలు చేయాలి

**(మొదటిపేజి తరువాయి)** లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరి అని, ప్రజల సంతృప్తి ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక లభ్యత, సరసమైన ధరలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

### గుడిలో నుంచి శిశువు ఏడుస్తున్న శబ్దాలు.. అక్కడకు వెళ్ళి చూడగా..!

**మాతృ ప్రేమ మలినమవుతోంది. కొందరు ఆడపిల్లలను భూమి మీదికి రాకుండా కడుపులోనే కడతేరుస్తుండగా, మరికొందరు పురిట్లోనే బంగారు తల్లులను వదిలించుకుంటున్నారు. కడుపున పుట్టిన ఆడపిల్లతో పేగుబంధం తెంచుకుంటున్నారు. కష్టమే వచ్చిందో, భారమని భావించిందో..! ఆడపిల్ల అని వదిలించుకుందో తెలియదు కానీ... అప్పుడే పుట్టిన పసికందును దేవాలయంలో వదిలి వెళ్ళింది ఓ తల్లి. అమ్మతనానికే మాయని మచ్చను తెచ్చిన ఈ అమానుష ఘటన ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.**



యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమవారంలో లింగ బసవేశ్వర స్వామి ఆలయం ఉంది. నిత్యం భక్తులతో సందడిగా ఉంటుంది. తొమ్మిది నెలలు మోసి జన్మనిచ్చిన ఓ తల్లికి ఆడపిల్ల కావడమే శాపమైందో తెలియదు కానీ.. అప్పుడే పుట్టిన ఆ పసికందుకు ఆలయంలో వదిలేసి వెళ్ళింది. ఆ చిన్నారికి ఆలయమే ఆవాసమైంది. తల్లి ఒడిలో వెచ్చగా సేద దీరాల్సిన ఆ చిట్టి తల్లి.. చలికి వణికి పోయింది. గుక్క పట్టి ఏడుస్తోంది. గుడిలో నుంచి శిశువు ఏడుస్తున్న శబ్దాలు.. అటుగా వెళు న్న భక్తులు, గ్రామస్తులకు వినిపించాయి. దీంతో ఆలయ పూజారికి భక్తులు సమాచారం ఇచ్చారు. వెళ్లి చూడగా ఆడ శిశువు కేకలు వేస్తూ కనిపించింది. పూజారి ఫిర్యాదుతో పోలీసులు ఆడ శిశువును భువనగిరి ఆసుపత్రికి తరలించారు. చలికి వణికిపోయిన ఆడ శిశువును ఇంక్యుబేటర్ లో పెట్టి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. శిశు ప్రాణాపాయానికి ప్రమాదమేదీ లేదని వైద్యుల చెబుతున్నారు. తొమ్మిది నెలలు మోసి జన్మనిచ్చిన ఆ తల్లికి.. ముద్దు లొలికే ఆ పాపాయిని వదిలి వెళ్లేందుకు. కడుపు తీపి గుర్తుకు రాలేదా అని స్థానికులు వాపోతున్నారు. పేగు బంధాన్ని వదిలేసిన ఆ తల్లికి కష్టమే వచ్చిందోనని మండి పడుతున్నారు. కర్కశ తల్లి మనసు కరగకపోవడం స్థానికులను కలచి వేసింది. ఆడ శిశువు ఘటనకు సంబంధించి గ్రామంలో సిసి ఫుటేజ్ ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్రాంతికి 8,432 ప్రత్యేక బస్సు సర్వీసులు: ఏపీఎస్ఆర్టీసీ

**అమరావతి:** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికోసం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ




దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. 71 శాతం బస్సులను రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, పట్టణాల మధ్య రద్దీ గణనీయంగా పెరిగిన దృష్ట్యా.. వీటి మధ్య 6 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు 2,432 ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు కేటాయించింది. పండుగ ముందు రోజుల్లో మొత్తం 3,857 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వీటిలో హైదరాబాద్‌కు 240, బెంగళూరుకు 102, చెన్నైకు 15 బస్సులు ఏర్పాటు చేయగా... రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు 3500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. పండుగ తిరుగు ప్రయాణానికి మొత్తం 4,575 బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు 1800, బెంగళూరు 200, చెన్నై 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా.. వీటిలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య నడిపేందుకు 2500 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. దూర ప్రాంతాలకు నడిచే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపింది.

## వందే భారత్ రైలు తయారీకి ఎంత ఖర్చు అవుతుందో తెలిస్తే షాకవుతారు!

**వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తుంది. కేంద్రం అధునాతన సాంకేతికతో ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను రూపొందించింది. ముఖ్యంగా హైస్పీడ్ తోపాటు అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేసింది. అయితే దీనికి ఎంత ఖర్చు అవుతుందో మీరెప్పుడైనా ఆలోచించారా..? దీని ఖర్చు గురించి తెలిస్తే షాకవుతారు..**

**వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారతీయ రైల్వేలకు గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇచ్చింది. కానీ ఈ వేగానికి గణనీయమైన ఖర్చు అవుతుంది. ప్రామాణిక 16-కోచ్‌ల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను తయారు చేయడానికి రూ.115-120 కోట్లు ఖర్చవుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఇది భారతదేశంలో నిర్మించిన అత్యంత ఖరీదైన ప్యాసింజర్ రైళ్లలో ఒకటి. ప్రతి వందే భారత్ కోచ్ ధర దాదాపు రూ.6-7 కోట్లు. రాజధాని, శతాబ్ది రైళ్లతో పోలిస్తే ఇది ఎంత ఖరీదైనదో తెలుసుకుందాం.**

రాజధాని ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ వంటి సాంప్రదాయ ప్రీమియం రైళ్లతో పోల్చినప్పుడు తేడా చాలా స్పష్టంగా కనిపిస్తుంది. రాజధాని, శతాబ్ది రైళ్లు ×ాఎదీ కోచ్‌లను ఉపయోగిస్తాయి. ఒక్కొక్కటి దాదాపు రూ.1.5 నుండి రూ.2 కోట్లు ఖర్చవుతాయి. 16 ×ాఎదీ కోచ్‌ల పూర్తి ర్యాక్ ధర దాదాపు రూ.60 నుండి రూ.70 కోట్లు. రూ.15-20 కోట్ల ఖర్చుతో అధిక శక్తి గల ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జోడించిన తర్వాత కూడా రాజధాని లేదా శతాబ్ది రైలు మొత్తం ఖర్చు సాధారణంగా రూ.80-90 కోట్ల లోపలే



ఉంటుంది. పోల్చితే వందే భారత్ రైళ్లు మొత్తం మీద 30-40% ఖరీదైనవి. ఖర్చు పెరుగుదలకు అతిపెద్ద కారణం: వందే భారత్ ఖర్చు పెరుగుదలకు అతిపెద్ద కారణం దాని సాంకేతికత. లోకోమోటివ్‌లపై ఆధారపడే రాజధాని, శతాబ్ది రైళ్ల మాదిరిగా కాకుండా వందే భారత్ ప్రతి రెండవ లేదా మూడవ కోచ్ కింద విద్యుత్ ట్రాక్షన్ మోటార్లను ఏర్పాటు చేస్తుంది అధునాతన సాంకేతికత, ప్రయాణికుల సౌలభ్యం: వందే భారత్ పూర్తిగా ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్లు, ఎయిర్‌క్రాఫ్ట్ స్టైల్ సీటింగ్ అరేంజ్‌మెంట్, సెన్సార్ ఆధారిత బయో-టాయిలెట్, ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్‌లను కూడా ఉపయోగిస్తుంది. ఇది పునరుత్పత్తి బ్రేకింగ్‌ను కూడా ఉపయోగిస్తుంది. ఇది బ్రేకింగ్ సమయంలో విద్యుత్తును ఉత్పత్తి చేసి వ్యవస్థకు తిరిగి ఇస్తుంది. అధునాతన సాంకేతికత, ప్రయాణికుల సౌలభ్యం: వందే భారత్ పూర్తిగా ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్లు, ఎయిర్‌క్రాఫ్ట్ స్టైల్ సీటింగ్ అరేంజ్‌మెంట్, సెన్సార్ ఆధారిత బయో-టాయిలెట్, ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్‌లను కూడా ఉపయోగిస్తుంది. ఇది పునరుత్పత్తి బ్రేకింగ్‌ను కూడా ఉపయోగిస్తుంది. ఇది బ్రేకింగ్ సమయంలో విద్యుత్తును ఉత్పత్తి చేసి వ్యవస్థకు తిరిగి ఇస్తుంది. దీనితో పాటు దీని ధర ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇది భద్రతను కూడా అందిస్తుంది. వందే భారత్ రైళ్లకు భారతదేశపు సొంత రైలు రక్షణ వ్యవస్థ (ౡూ) షీల్డ్, జజుప్ప మెరాలు, అగ్నిమాపక, అగ్నిమాపక వ్యవస్థలు, అత్యవసర టాక్-బ్యాక్ సామర్థ్యాలు ఉన్నాయి. భారతీయ రైల్వేల ప్రకారం, పెద్ద ఎత్తున ఉత్పత్తి కాలక్రమేణా ఖర్చులను తగ్గిస్తుందని భావిస్తున్నారు. ఉత్పత్తి పెరిగేకొద్దీ యూనిట్‌కు ఖర్చు తగ్గుతుందని భావిస్తున్నారు.

## పేకాట ఆడేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్..

**హైకోర్టు సంచలన ఆదేశాలు..**

**పేకాట ఆడేందుకు అనుమతి ఇవ్వాలంటూ పిటిషన్లు వేసిన మూడు క్లబ్‌లకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాక్ ఇచ్చింది. డబ్బులకు పేకాట ఆడటానికి వీల్లేదని, అలా ఆడితే కేసులు నమోదు చేయాల్సిందే అని తెలిపింది. ఇంతకూ పిటిషన్ వేసిన క్లబ్‌ల వాదన ఏంటి..? హైకోర్టు ఇచ్చిన స్పష్టత ఏంటి..?**

ఏపీలోని పలు జిల్లాల్లో మూడు ముక్కలు ఆరు ఆటలు అన్నట్టుగా సాగిపోతుంటుంది పేకాట వ్యవహారం.. స్థానిక నేతల నుండి కూడా అండదండలు ఉండడంతో ఈ వ్యవహారంపై చూసిచూడనట్టు వ్యవహరిస్తుంటారు పోలీసులు. అయితే పేకాట క్లబ్బులపై ఇటీవల విమర్శలు పెరగడంతో యాక్షన్‌లోకి దిగిన పోలీసులు.. పలుక్లబ్‌లతో పాటు పేకాట రాయుళ్లపై కూడా కేసులు నమోదు చేశారు. దీంతో 13



కార్డ్స్‌కు అనుమతి ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్, లార్డ్ హెూర్డింగ్ హాల్ టౌన్ క్లబ్, నర్సాపురం యూత్ క్లబ్. అయితే ఈ పిటిషన్ విచారణ సందర్భంగా కీలక ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు. డబ్బులు పందెంగా పెట్టి కార్డ్స్ ఆడటం చట్ట విరుద్ధమని స్పష్టం చేసిన న్యాయస్థానం..క్లబ్‌ల విజ్ఞప్తిని తిరస్కరించింది. క్లబ్‌ల తరపు న్యాయవాది సుప్రీం కోర్టు తీర్పుల ఆధారంగా 13 కార్డ్స్ రమ్మీకి అనుమతి ఇవ్వాలని వాదనలు వినిపించారు. అయితే, విచారణ అనంతరం హైకోర్టు ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. డబ్బులకు పేకాట ఆడటానికి వీల్లేదని, అలా ఆడితే అది గాంబ్లింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 కింద చట్టవిరుద్ధ చర్యగా పరిగణించి కేసులు నమోదు చేయాల్సిందే అని తెలిపింది. ఇటీవల కూడా ఇలాంటి కేసుల్లో ఇదే తరహా ఆదేశాలు ఇచ్చాం అని బెంచ్ గుర్తుచేసింది. ఇప్పటికే నూజివీడు మాంగో బే క్లబ్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై కూడా హైకోర్టు గతంలో స్పష్టత ఇచ్చింది. 13 కార్డ్స్ రమ్మీని డబ్బులకు ఆడొద్దు, ఆడితే గాంబ్లింగ్ యాక్ట్ 3, 4 కింద చర్యలు తీసుకోవాలి అని జిల్లా పోలీస్, యంత్రాంగానికి అప్పుడే ఆదేశాలు ఇచ్చినట్లు కోర్టు పేర్కొంది. లేటెస్ట్ విచారణలోనూ ఈ మూడు క్లబ్‌ల పిటిషన్ల విషయంలో కూడా అదే చట్టపరమైన నియమాలు వర్తిస్తాయని హైకోర్టు స్పష్టం చేసింది. పేకాటను డబ్బులకు ఆడేందుకు చట్టబద్ధత ఇవ్వాలని చూసిన ప్రయత్నానికి కోర్టు తీర్పుతో బ్రేక్ పడింది.

## కేంద్రం మరో ముందడుగు..

**పలు భాషల్లో 55 సాహిత్య రచనలు విడుదల!**

న్యూఢిల్లీ, జనవరి 6: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం (జనవరి 6) 55 సాహిత్య రచనలను విడుదల చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రీయ భారతీయ భాషలలో విడుదల చేశారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ ఆధ్వర్యం లోని సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ క్లాసికల్ లాంగ్వేజెస్ సంజ్ఞా భాషలో తిరుక్కురల్ వివరణతో సహా క్లాసికల్ భారతీయ భాషలలో 55 పండిత సంపుటాలను రూపొందించింది. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ (జ×జు) విడుదల చేసిన తిరుక్కురల్ సంజ్ఞా భాషా సిరీస్ కూడా ఇందులో ఉన్నాయి. తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, తమిళ భాషలలోని సాహిత్య రచనలు భాషా వారసత్వాన్ని విద్య, పరిశోధన, సాంస్కృతిక గుర్తింపు జాతీయ స్థాయిలో ఉంచడానికి చేపట్టిన అతి పెద్ద ప్రయత్నంలో ఇది ఒకటని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్ వేదికగా తెలిపారు.



# టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శాసనమండలి

**ఏలూరు బ్యూరో జనవరి 06సంక్షేమ సాక్షి:** జిల్లా లోని కైకలూరు మండలం లోని ఆటపాక గ్రామంలో కైకలూరు నియోజకవర్గ పోలీస్ వారి ఆధ్వర్యంలో జరిగే కైకలూరు పోలీస్ ప్రీమియర్ లీగ్ 2026 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించటంలో ముందున్న కైకలూరు పోలీస్ శాఖ, సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు పేకాట ఇతర జూదం కార్యకర్తలపై యువత వెళ్లకుండా ఉంటానికి గాను మన జిల్లా ఎస్.పి. ప్రతాప్ శివకిషోర్ ఐపిఎస్ మరియు డి ఎస్ పి శ్రావణ్ కుమార్ సూచనలతో, మన కైకలూరు సి ఐరామకృష్ణ మరియు ఎస్ ఐవెంకట కుమార్ ,ఎస్ ఐ.శ్రీను సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు యువత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో 12 నుంచి 18 వరకు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాలలో లోకకార్యర్థమై విశేష పూజలు, వాహన సేవలు, హెూమాలు, జపాలు, పారాయణలు**

**జనవరి 15 సంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం**

**బ్రహ్మోత్సవ కల్యానోత్సవానికి చెంచుగిరిజనులకు ప్రత్యేక ఆహ్వానం - ఈఓ ఏం. శ్రీనివాసరావు**

శ్రీశైలం(దేవస్థానం) జనవరి 6 సంక్షేమ సాక్షి : మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుండి 18 తేదీ వరకు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు





ప్రారంభం కానున్నాయి. పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేదీన ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శ్రీమల్లికార్జునస్వామివారికి ఏటా రెండుసార్లు అనగా మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మరియు మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.



**బ్రహ్మోత్సవ కార్యక్రమాలు :** ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 12.01.2026 ఉదయం గం. 9.15 లకు శ్రీస్వామివారి యాగశాల ప్రవేశకార్యక్రమం నిర్వహించ బడుతుంది. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షస్తూ అర్చకస్వాములు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడుతుంది. గణపతి పూజ తరువాత వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తిపుణ్యాహ వాచనం జరిపించబడుతుంది. ఈ కార్యక్రమాల తరువాత బ్రహ్మోత్సవ నిర్వహణకు ఆధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపించ బడతాయి. అనంతరం కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీపారాధన, వాస్తుపూజ, వాస్తుహెూమం, మండపారాధనలు, కలశస్థాపన, పంచావరణార్చనలు, జపాను ష్ఠానములు, పారాయణలు నిర్వహించ బడతాయి.12వ తేదీ సాయంకాలం 5.00 గంటల నుండి అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపనల కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత సాయంత్రం 7.00గంటల నుండి ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ ఆయా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ముక్కోటిదేవతలను, సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిపించ బడుతుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగానే ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, మండపారాధనలు, పంచావరణార్చనలు,రుద్రహెూమం, చండీహెూమం, నిత్యహవనాలు జరిపించబడతాయి. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుండి అనగా 13వ తేది నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించబడుతాయి. 15వ తేదీ మకరసంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించబడుతుంది.17వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం నిర్వహించబడుతాయి. సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్స వాలలో చివరిరోజైన 18వ తేదీ రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

**తేది వాహన సేవ /విశేష కార్యక్రమము:-**


12.01.2026:అంకురార్పణ, ధ్వజారోహణ
13.01.2026: భృంగివాహనసేవ
14.01.2026:కైలాసవాహనసేవ
15.01.2026:నందివాహనసేవ బ్రహ్మోత్సవ కల్యాణం
16.01.2026:రావణవాహనసేవ,
17.01.2026:పూర్ణాహుతి, త్రిశూలస్నానం, సదస్యం,నాగవల్లి, ధ్వజావరోహణ
18.01.2026:అశ్వవాహన సేవ ( ఆలయ ఉత్సవం)పుష్పోత్సవం, శయనోత్సవం

కాగా సంక్రాంతి రోజున (జనవరి 15 జరిగే బ్రహ్మోత్సవాలలో కల్యాణానికి చెంసుగిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానిచడశీ జరుగుతోంది.

**కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల:** ఉత్సవాల సందర్భంగాఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆర్జిత ప్రత్యక్ష మరియు పరోక్షసేవలైన రుద్రహెూమం, చండీహెూమం, మృత్యుంజయహెూమం, గణపతి హెూమం, (పరోక్షసేవ) శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణం మరియు శ్రీ స్వామిఅమ్మవార్లకల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాత:కాలసేవ, ప్రదోషకాలసేవ, ఏకాంతసేవలను నిలపుదల చేయబడ్డాయి.

# ఎస్ టి యు 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ఆలూరు (రూరల్) జనవరి06 సంక్షేమ సాక్షి:** ఆలూరు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం నందు 2026 ఎస్ టి యు డైరీ మరియు క్యాలెండర్ను మండల విద్యాధికారులు చిరంజీవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్టీయు నాయకులు బంటనహాళు నాగరాజు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 సంవత్సరంలో దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చాలని, పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి సిపిఎస్ లో రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎన్నో రోజులుగా పెండింగ్లో ఉన్న సరెండర్ న్యూస్ కూడా కచ్చితంగా వెంటనే చెల్లించి, రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖామని, ఉపాధ్యాయులు సుహాసిని ,తిమ్మప్ప, ఈరన్న, దేవదానం ,ఆనందరావు, ఉరుకుందప్ప సుధాకర్, జిల్లా నాయకులు నాగరాజు యూసుఫ్ మండల సీనియర్ మహిళా నాయకులు హేమలత రాజమ్మ మహాదేవమ్మా ఆలూరు మండల అధ్యక్షుడు మౌలేష్ ప్రధాన కార్యదర్శి సతీష్ మహిళా కన్వీనర్ సుజాత సిపిఎస్ కన్వీనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం

**నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వివి రత్నం**

**వేంపల్లె జనవరి 06 సంక్షేమ సాక్షి :** పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవము వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య మరియు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరి సమక్షంలో స్వామివారి ఆరాధన మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించినట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వివి రత్నం స్వామివారి అభిషేకము స్వామి వారికి కీర్తనలతో మంగళ వాయిద్యాలతో గుడి చుట్టూ ప్రదక్షణాలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం యూత్ గౌరవాధ్యక్షుడు సిద్దయ్య, మోపురి రమేష్ బాబు అధ్యక్షతన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, కార్యదర్శి గంగాధర, కే హరి, టి మణికంత, పీరయ్య, చంద్రబాబు, గండికోట వెంకట శివ, చంద్రాయుడు, యువజన సంఘ అధ్యక్షుడు ప్రదీప్, ఆర్ పెద్ద రామాంజనేయులు మరియు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా ఉపాధ్యక్షులుగా మనోజ్ కుమార్

**పామిడి జనవరి 06 సంక్షేమ సాక్షి:** భారతీయ జనతా పార్టీలో కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే పామిడి పట్టణానికి చెందిన మనోజ్ కుమార్ బీజేపీ పార్టీలో కష్టపడి పని చేశారు కష్టాన్ని గుర్తించిన ఓ బి సి బిజెపి జిల్లా నాయకులు లాలెప్ప నాగేంద్ర కష్టాన్ని గుర్తించి గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులుగా మనోజ్ కుమార్ ని ఎంపిక చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడిన వారికి ఎప్పటికీ కచ్చితంగా న్యాయం జరుగుతుందని మరోసారి రుజువైంది ఎందుకంటే నేను కష్టపడ్డాను కనుక పార్టీ అన్ని గమనించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు నా ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేశారు.



# రోడ్డు భద్రతా మాసం సందర్భంగా డ్రైవర్లకు ఉచిత వైద్య పరీక్షలు

**వేంపల్లె జనవరి06సంక్షేమ సాక్షి:** జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా మాసం సందర్భంగా డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా వేంపల్లి పట్టణం లోని డ్రైవర్ లకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించినట్లు సీఐ టి.నరసింహులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాహనదారులకు రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు తదితర ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. హెవీ గూడ్స్ వెహికల్స్, మీడియం గూడ్స్ వెహికల్స్, ఆటో డ్రైవర్లకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. వయసు పై బడే కొద్దీ దూరదృష్టి లోపించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ శాతం ఉంటాయని, కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని సి.ఐ నరసింహులు సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వాహనాలు నడిపేటప్పుడు శారీరక స్థితి ఎంత ముఖ్యమో వివరించారు. వైద్యులు డా. రామమోహన్ రెడ్డి, డా. షరీఫ్ డ్రైవర్లకు వైద్యసేవ లు అందించారు.వైద్యులకు వేంపల్లి పోలీస్ శాఖ తరపున సీఐ కృతజ్ఞతలు తెలిపారు. రహదారి భద్రతకు డ్రైవర్ల ఆరోగ్యం కీలకమని, జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు ఇలాంటి కార్యక్రమాలు ముమ్మందు మరిన్ని నిర్వహించడం జరుగుతుందని సి.ఐ నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సురక్షత డ్రైవింగ్కు డ్రైవర్లను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై సి.ఐ నరసింహులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాల్ నాయక్, వాహన డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు... సూచనలు సలహాలు అందించిన వ్యవసాయాధికారి

**కృష్ణా బ్యూరో జనవరి 06సంక్షేమ సాక్షి:** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపులపాడు మండల వ్యవసాయాధికారి బత్తిన రంగనాథ్ బాబు కానుమోలు, ఆరుగోలను గ్రామాల్లోని మినుము, పెసర పంటలను పరిశీలించారు.పంటలో వచ్చే తెగులు పురుగుల గురించి రైతులకు వివరించారు.వాటిని ఎలా నివారించుకోవాలో తెలియజేశారు. పంట తొలిదశలో ఉంది కావున మీరు అవసరమేర మాత్రమే పెట్టాలని అలా కాకుండా నీరు అధికంగా పెట్టటం వలన కాండంలో గజ్జి తెగులు ఉందని గమనించారు. కావున రైతులు కాండం గజ్జి నివారణకు ట్రేకోడేర్మా విరిడి ని మొక్క మొదలు తడిచేవిధంగా లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి వేరు తడిచేవిడంగా పిచికారి చేయాలని సూచించారు. లేదా మెటాలెక్సీ మరియు రేడోమిల్ గోల్డ్ ఎకరానికి 400 గ్రాములు, వేపనూనె 500 ఎం ఎల్ కలిపి పిచ్చికారీ చేయాలని రైతులకు సూచనలు సలహాలు అందించారు.



# యువత చెడు వ్యసనాలకు బానస వద్దు

**: శ్రీ పద్మావతి డిగ్రీ కాలేజ్**

**ధర్మవరం జనవరి 06 సంక్షేమ సాక్షి :** స్థానిక ఎల్. పి. సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో నేడు ఏ. పి. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఏపీ ఎస్ ఎల్ ఎస్ ఏ ) వారి ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే సందర్భంగా 05- 01- 2026 నుండి 12- 01- 2026 వరకు విద్యా సంస్థలలో డ్రగ్ అవేర్నెస్ అండ్ వెల్నెస్ నావిగేషన్ ఫర్ ఎ డ్రగ్ ఫ్రీ ఇండియా (దావన్) కార్యక్రమాన్ని అడ్వకేట్ వి.జి. బాల సుందరి మరియు ప్రిన్సిపాల్ డా. జి. మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. అడ్వకేట్ బాలసుందరి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కొన్ని ఉదాహరణల ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డా.జి. మల్లికార్జున మాట్లాడుతూ దేశానికి యువతే శక్తి,సమాజం మరియు దేశ అభివృద్ధిలో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని కావున మన దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి మన శక్తి మేరకు ఐక్యంగా ఉండి డ్రగ్స్ రహితంగా మార్చేందుకు గట్టి నిర్ణయం తీసుకోవాలని కోరారు. సే ఎస్ టు లైఫ్ అండ్ నో టు డ్రగ్ అని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు





# మోసపూరిత కాల్స్‌లతో అప్రమత్తంగా ఉండాలి

**నగర ప్రజలకు కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరిక**

**కర్నూలు జనవరి06 సంక్షేమ సాక్షి :** ఫోన్ చేసి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు ఉన్నాయని చెబుతూ ఫోన్ పే చేయాలంటూ మోసపూరిత కాల్స్ చేస్తున్న అజ్ఞాత వ్యక్తుల పట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కర్నూలు నగర పరిధిలో ప్రజలకు కొందరు వ్యక్తులు తాము మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నానని చెప్పి, ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పేరుతో యుపిఐ ద్వారా డబ్బులు చెల్లించాలంటూ మోసం చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ తరపున ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా పన్నులు లేదా ఇతర చెల్లింపులు అడగబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పన్నుల వసూలు కోసం నగరపాలక సంస్థకు సంబంధించిన ఏ యుపిఐ ప్లాట్‌ఫాం లేదని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే ప్రజలు నమ్మకుండా వెంటనే కాల్ కట్ చేయాలని, ఫోన్ పే లేదా ఇతర ఆన్‌లైన్ చెల్లింపులు చేయరాదని సూచించారు. ఇటువంటి మోసాలకు గురైన వారు లేదా అనుమానాస్పద కాల్స్ వచ్చినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలాగే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ కోరారు.



# భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుండి కాపాడుకుందాం:యు.టి.ఎఫ్

**బుక్కరాయసముద్రం జనవరి06 సంక్షేమ సాక్షి :** బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ మరియు మండల పరిషత్ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,డిప్యూటీ ఎం.పీ.డీ.వో సదాశివ ,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటీశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్యలు బావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం అన్న పాంప్లెట్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి కి అలవాటు పడితే జీవితము నాశనం అవుతుందని అలా చేసుకోవద్దని హెచ్చరించారు. విద్యార్థులు సమస్యలను అధిగమించలేకపోవడం, ఒత్తిడిని జయించలేకపోవడం ఆన్లైన్ గేమ్స్ సోషల్ మీడియా వ్యసనాల ప్రభావం వల్ల కొందరు విద్యార్థులు గంజాయి కలవాటు పడుతున్నారని అన్నారు. ఈ గంజాయి ఇప్పుడు పలుచోట్ల ఛాట్ల రూపంలో కూడా లభిస్తున్నాయని వాటివల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురైవారి జీవితాన్ని నాశనం చేసుకుంటూ చెడు మార్గాల వైపు మల్లుతున్నారని అది మానుకోవాలన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమాజ శ్రేయోభిలాషులు గంజాయితో కూడిన ఛాట్లు తదితర వాటిని అమ్మేవారిని గుర్తించి పోలీసు దృష్టికి తేవాలని కోరారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అలవాటుకు బానిసైన వాళ్ళని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోటీశ్వరప్ప,రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,నాయకులు నాగేంద్ర,సీతారామరెడ్డి, హేన్రి మార్క్, హరి నారాయణ, శివప్రసాద్,బాబా ఫక్రుద్దీన్, మల్లికార్జున, మర్రిస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకటేశ్వర స్వామి కి భక్తులు

# 1,00,116 విరాళం

**ఆత్రేయపురం జనవరి 06 సంక్షేమ సాక్షి:** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నదాన అభివృద్ధికి భక్తులు విరాళం అందజేస్తున్నారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం చెందిన శాఖ చిరంజీవి, పుష్పావతి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి 1,00,116 రూపాయలు వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్ అభినందించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు కృతజ్ఞతలు తెలిపి వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

# ఓవర్‌లోడ్ ఇసుక లారీలపై చర్య

**ప్రక్కిలంక ర్యాంప్ వద్ద తనిఖీలు..విచారణ అనంతరం చర్యలు**

**తూర్పుగోదావరి /సీతానగరం జనవరి 06 సంక్షేమ సాక్షి:** జిల్లా లోని రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం రఘుదేవపురం రెవెన్యూ పరిధిలో పరిమితిని







మించి అధిక లోడుతో ఇసుక తరలిస్తున్న మూడు లారీలను తాళ్లపూడి తాసిల్దార్ లక్ష్మ లావణ్య నిలుపుదల చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సీతానగరం మండలం వైపు రేవుఉప్రక్కిలంక ర్యాంప్ సరిహద్దు వివాదాలు, గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులపై పరిశీలనకు వచ్చిన తాసిల్దార్ లక్ష్మ లావణ్య ప్రక్కిలంక బ్లాక్‌ఉ1 ఇసుక ర్యాంప్ వద్ద ఓవర్‌లోడ్ రవాణాకు సిద్ధంగా ఉన్న మూడు ఇసుక లారీలను గుర్తించారు. రఘుదేవపురం పుంత రోడ్డు ర్యాంపు మార్గంలో ఈ లారీలను నిలిపివేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు. ఈ అంశంపై విచారణ పూర్తయ్యాకే పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొంటూ మీడియాకు సమాచారం ఇవ్వడానికి ఆమె నిరాకరించారు.

## గత ప్రభుత్వ నిర్వాకం వలన ప్రజా విజ్ఞప్తుల్లో

# 90% రెవెన్యూ సమస్యలే..

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**

**పొదలకూరు జనవరి 06 సంక్షేమ సాక్షి:** గత వైసిపి పాలనలో రి సర్వే తో పేరిన జరిగిన భూ అక్రమాల్లో భాగంగా మండలంలోని పార్లపల్లి ,మహమ్మదాపురం, మర్రిపల్లి గ్రామాల





పేదల భూముల 22 ఇా నిషేధిత భూముల జాబితాలో పెట్టారని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల భూములకు విముక్తి కలిగించిందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పార్లపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పేరుతో అనేక అవకతవకలకు పాల్పడిందన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంటును కోలుకోలేని పరిస్థితిలోకి నెట్టేసిందన్నారు.ఎక్కడ ప్రజా విజ్ఞప్తులు దినం చేపట్టిన 90 శాతం సమస్యలు రెవెన్యూ సంబంధించి వస్తున్నాయన్నారు.మండలంలోని పార్లపల్లి ,వెలికంటి పాలెం, మహమ్మదాపురం, మర్రిపల్లి గ్రామాలను చెందిన ఓరిజనల్ పట్టా భూములను నిషేధిత జాబితాలోకి చేర్చారని ,తాము మూడు గ్రామాలకు విముక్తి కలిగించామని వెలికంటి పాలెం భూములు గయాళు భూములుగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో విముక్తి కలిగిస్తామన్నారు .సొంత మండలానికి చెందిన మాజీ మంత్రి కాకాణి చేసింది ఏమీ లేదన్నారు .భూ పంపిణీ పేరుతో టాక్స్ కట్టే వారి పేరున రూ 50 లక్షలు విలువచేసే భూములను తన వర్గం వారికి ధారాదత్తం చేశారన్నారు.సొంత మండలంలో మాజీ మంత్రి అధికరంలో వున్నప్పుడు ప్రకృతి వనరుల దోపిడీ తప్ప అభివృద్ధికి ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు.మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి , అన్నలూరు.చెన్న కృష్ణమ నాయుడు ,గూడూరు ప్రసన్న, గూడూరు శ్రీనివాసులు,రమేష్ ,ఆదాల.సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖ అధికారులు క్షత్రస్థాయిలో తిరిగి

# రైతులకు సలహాలు సూచనలు అందించాలి

**:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు బ్యూరో జనవరి06 సంక్షేమ సాక్షి :** జిల్లాలో ఉద్యానవన పంటలు పండించే రైతులకు ఈనెల మార్చి 31 వ తేదీ లోపు ఈ ఆర్థిక సంవత్సరంలోఎంఐడిహెచ్,రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన, ఆయిల్ ఫామ్ సాగు కింద రైతులకు 32 కోట్ల రూపాయలు ఖర్చు చేపడుతున్నామని తెలిపారు ఉద్యాన వన శాఖ అధికారులు క్షత్రస్థాయిలో రైతు సమస్యలను గుర్తించి రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి తద్వారా తక్కువ సాగు ఖర్చులతో అధిక ఆదాయం పొందడానికి రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు 12 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.వివిధ స్కీమ్స్ కు సంబంధించిన బిల్లులను వారానికి మూడు పర్యాయాలు బిల్లులు ప్రపోజల్ కొరకు కలెక్టర్ అనుమతి తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో పాడి, ఉద్యానవన రైతులకు అనేక రాయితీలు కల్పించుచున్నామని పేర్కొన్నారు.



# కోవనూరులో వ్యవసాయ సాటర్లు అపహరణ

**మూడేళ్లలో నాలుగు ఘటనలు, 300 పైగా సాటర్లు చోరీ...రైతులకు గుది బండగా మారుతున్న సాటర్ల కొనుగోలు**







**కేవీబీపురం జనవరి 06 సంక్షేమ సాక్షి:** కోవనూరు పంట పొలాల్లో మళ్ళీ దొంగ లు పడ్డారు.ఈసారి కూడా సుమారు 50 పైగా వ్యవసాయంలో కీలకమైన విద్యుత్ సాటర్లు అపహరిం చుళ్లారు. గత మూ డేళ్లలో ఇది వరుసగా నాలుగో ఘటన కావడం రైతులను కలవరపెడుతుంది. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఈ దొంగ తనాల వల్ల తమపై పెను భారం పడు తుందని రైతులు వాపోతున్నారు. తమ కు కష్టాన్ని చెప్పినా సంభందిత అధికారు లు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.చోరీలు జరిగిన ప్రతీ సారి కొత్త సాటర్లు కొనుగోలు చేయడం తమకు గుది బండ లా మారుతుందని అన్నారు. అధికారు లు చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. విషయం తెలుసుకున్న కేవీబీపురం ఎస్ఐ ఓబ య్య ఘటనా స్థలానికి చేరుకొని పరిశీ లించారు. రైతులతో మాట్లాడి మోటర్ల చోరిపై నిఘా పెడతామని అన్నారు.

## న్యాయవాదుల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న

# అధికారులు, నాయకులు

**చిలమత్తూరు (రూరల్) జనవరి 06 సంక్షేమ సాక్షి :** నూతన సంవత్సర న్యాయవాదుల క్యాలెండర్‌ను స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు న్యాయవాది గంగరాజు



ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను మండల డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు సమాజంలో న్యాయం, చట్ట పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.న్యాయవాదుల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు వృత్తి నిర్వహణకు ఈ క్యాలెండర్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథలయ శాఖ అధికారి మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ శంకర్, ప్రజా సంఘాల నాయకుడు ప్రవీణ్ కుమార్, జనసేన నాయకులు ప్రవీణ్ కుమార్, గ్లోబల్ ఐకాన్ నిర్వాహకులు నాగేంద్ర, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

**-ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**

**తిరుపతి/నాయుడుపేట జనవరి06సంక్షేమ సాక్షి:** నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధి లోని రైతులు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. మంగళవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్ల నిర్మాణాలకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏఎంసి ఆదాయ లక్ష్యన్ని చేరుకునేందుకు కమిటీ సభ్యులు, ఏఎంసీ అధికారులు సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం ఏఎంసీ కమిటీ సభ్యులకు గౌరవ వేతనం చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ కిలారి గోపాలకృష్ణ,పలువురు కమిటీ సభ్యులు,ఏఎంసి అధికారులు పాల్గొన్నారు.





## ఒకే రోజు 109 సీఎంఆర్ ఎఫ్

# చెక్కుల పంపిణీ

**పేదలకు భరోసా ఉ సీఎం సహాయ నిధి**

**సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 06సంక్షేమ సాక్షి:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు ఒకే వేదికపై 109 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ ఎఫ్ (జవీ=ఖీ)







చెక్కులను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పంపిణీ చేశారు. కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రూ.83.04 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ అనారోగ్యంపేదరికం కలిసి వచ్చినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాంటి వేళ ప్రభుత్వం తమ వెంటే ఉందన్న భరోసా కల్పించేదే ముఖ్యమంత్రి సహాయ నిధి అని పేర్కొన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఒక్కరోజులోనే 109 మందికి ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజల సంక్షమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మ, జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

# రుచికరంగా వండాలి

**మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రంగనాథ్ బాబు**

**చిప్పగిరి జనవరి 06 సంక్షేమ సాక్షి:** అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మరియు పాఠశాలలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు పెద్దపీట వేసి రుచికరంగా వంటలు ఉండాలని ఏజెన్సీలకు మరియు అంగన్వాడి సిబ్బందికి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రంగనాథ్ బాబు సూచించారు. మంగళవారం నగరడోన గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆగిపోయిన ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం నగరడోన సచివాలయంలో కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి పరిష్కరించుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుపుతూ స్వచ్ఛ గ్రామంగా నిర్మించుకోవాలని సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం భోజనం అందివ్వాలన్నారు. ప్రతి అధికారి కూడా విధులలో పారదర్శకంగా ఉండాలన్నారు. హౌసింగ్ అధికారి కృష్ణకుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ్ కుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, మహిళా పోలీసు మౌనిక పాల్గొన్నారు.






# మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైనికుడిలా పని చేస్తాం

**టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కి రుణపడి ఉంటాం...సొసైటీ ఛైర్మన్ కొండా, కన్వీనర్ పురుషోత్తం**

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 06 సంక్షేమ సాక్షి:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తాం అని చిప్పగిరి సొసైటీ బ్యాంకు ఛైర్మన్ కొండ రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం పేర్కొన్నారు. మంగళవారం ఆలూరులో టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి నివాస గృహంలో తొలి అడుగు ఉత్తమ కార్యకర్త లు గా ఎంపికైన కార్యకర్తలకు వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వైకుంఠం జ్యోతి టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి కార్యకర్త నూతన ఉత్సాహంతో తెలుగుదేశం అభివృద్ధికి సైనికుడిలా కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.





జరగబోయే రోజుల్లో మునుముందుకు వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విస్తారంగా అభివృద్ధి చెందుటకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కష్టపడే వారికి పదవులు అన్నచందంగా టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తలు గుర్తించి సామాన్య కార్యకర్తల గా ఉన్న తనకు సొసైటీ బ్యాంకు ఛైర్మన్ గాను, మరొకరికి చిప్పగిరి మండల టిడిపి కన్వీనర్ గాను, ఈ విధంగా వాల్మీకి వర్గానికి చెందిన తమకు పదవులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠం అంటే ఆలూర్ ఆలూరు అంటే వైకుంఠం అనే నాన్పిడి టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి తిరిగి మెరుగుపరు స్తుందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థులు విజయ డంక మోగించడం ఖాయమని వారు జోష్యం చెప్పారు. అనంతరం వైకుంఠం జ్యోతి చేతుల మీదగా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు ప్రశంస పత్రాలను ఫోటోలో కూడిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు బెల్డోన కోణంకి శ్రీనివాసులు, రామదుర్గం దుగ్గయ్య, అశోక్ యాదవ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల కొరతతో విద్యార్థుల అవస్థలు

**మహానంది జనవరి 06 సంక్షేమ సాక్షి:** మండలం లోని తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది మూడు బస్సులు నడిపిన ఆర్టీసీ అధికారులు ఈ ఏడాది రెండు బస్సులు మాత్రమే నడుపుతూ ఉండటంతో, విద్యార్థుల అవస్థలు ప్రాణాంతకంగా మారాయి. గాజులపల్లె, మహానంది, సీతారామపురం మార్గాల్లో కేవలం ఈ ఏడాది రెండు అస్సలు మాత్రమే నడుస్తున్నాయన్నారు. 40 మంది విద్యార్థులు పట్టే బస్సులో, వందలోపు విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల డోర్ల వద్ద నిలబడి ప్రయాణించాల్సి వస్తుందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, బిక్కు బిక్కుమంటూ, ప్రయాణం సాగిస్తున్న విద్యార్థులను చూసి వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే పేద విద్యార్థులు.. చదువుకునే ఆకాంక్షతో సర్కారు బడుల్లో చదువుతున్నా.. సమయానికి గ్రామాల నుంచి బస్సులు రాక తరగతుల సమయానికి హాజరు కాలేక అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి రెండు బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఫలితంగా స్కూళ్లకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఆర్టీసీ అధికారులు మరో బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



# సుపరిపాలనలో తొలి అడుగు

### ఉత్తమ కార్యకర్తలకు ఘన సన్మానం
### టీడీపీ క్రమశిక్షణ, విధివిధానాలే పార్టీ బలం
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో జనవరి 06 సంక్షేమ సాక్షి :** సుపరిపాలనలో తొలి అడుగుగా ఉత్తమ కార్యకర్త అవార్డులకు ఎంపికైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళ వారం ఆమె కార్యాల యంలో ఘనంగా అవార్డు లను అందజేశారు.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కా రంలో ముం దుండి పనిచేసిన కార్యకర్తలను ఈ సందర్భంగా ఆమె ప్రత్యే కంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లా డు తూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఇవన్నీ ప్రతి కార్యకర్త హృదయంలో ఉండాలని సూచించారు. కార్యకర్తల కృషి, త్యాగాల వల్లే పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందని తెలిపారు.భవిష్యత్తు రోజుల్లో పార్టీ ప్రతిష్ఠ మరింత పెరిగేలా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షమ పథకాలను విస్తృతంగా తెలియజేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. సుపరిపాలన సాధనలో కార్యకర్తల పాత్ర కీలకమని, అందుకే ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి ప్రోత్సహించడం పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవార్డు పొందిన సహచరులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, పార్టీ ఐక్యతను చాటేలా సాగింది.



## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే
# ప్రమాదాల నివారణ

### ఎం.వి.ఐ రాజాబాబు
### జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో గుంతకల్లులో అవగాహన సమావేశం

**గుంతకల్లు (ఖాజావలి) జనవరి 06 సంక్షేమ సాక్షి :** పట్టణంలో రోడ్డు ప్రమాదాల



నివారణే లక్ష్యంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఆర్టీవో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి. రాజాబాబు పాల్గొని వాహనదారులకు కీలక సూచనలు చేశారు.డ్రైవింగ్ లైసెన్స్, లర్నర్ లైసెన్స్ కోసం వచ్చిన అభ్యర్థులు, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లు, యజమానులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్.వి. రాజాబాబు మాట్లాడుతూ....ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే రోడ్డు ప్రమాదాలను తగ్గించే ప్రధాన మార్గమని తెలిపారు.ముఖ్యంగా స్కూల్ బస్సుల డ్రైవర్లు అత్యంత బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులను పాఠశాలకు తీసుకువచ్చే సమయంలో, తిరిగి ఇంటికి చేర్చే సమయంలో పూర్తి అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. పిల్లలు బస్సు ఎక్కే, దిగే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ బస్సులను ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని సూచించారు. అలాగే బస్సులో ప్రయాణించే సమయంలో విద్యార్థులు కిటికీల నుండి చేతులు లేదా తల బయటకు పెట్టకుండా డ్రైవర్లు, సహాయకులు గమనించాలని చెప్పారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎన్.వి. రాజాబాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# సహకార సంఘ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

### ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలి

**వేంపల్లె జనవరి 06 సంక్షేమ సాక్షి:** వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతలమడుగు పల్లి సొసైటీ సిఇఒ డి.రామిరెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వేతన సవరణ చేయాలని, 2019 ఏడాది తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులరైజ్, ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే




తమ పదవి విరమణ కాల పరిమితిని 62 ఏళ్లు, గ్రాట్యూయిటీ రూ.10 లక్షల వరకు పెంచాలని కోరారు. వీటి వల్ల ప్రభుత్వానికి ఎలాంటి భారం పడదన్నారు. అయితే వీటి కోసం గత రెండేళ్లుగా కమిషనర్ ని కోరడం జరిగిందని, ఆన్లైన్ నమోదు చేస్తే వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్లమడక సొసైటీ సిఇఒ సి.వెంకటయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అలేఖ్య ప్లానర్స్ లైసెన్స్...
# శాశ్వతంగా రద్దు

### మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల అధికారిక ప్రకటన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో జనవరి 06సంక్షేమ సాక్షి :** జిల్లా పరిధిలోని గత కొంతకాలంగా గతం లో కమిషనర్‌గా పనిచేసిన జయరాం తో కలిసి అనేక అక్రమాలకు పాలుపడి, అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నారనే కేసులో ఆరోపణలకు పలుమార్లు డీటీసీపీ అధికారులకు సంజాయిషీలు సమర్పించి నప్పటికీ వాటిని తిరస్కరించి నందిగామలో జరిగిన అక్రమాల్లో వీరి పాత్ర ఉందని నిర్ధారించిన నేపథ్యంలో అలేఖ్య ప్లానర్స్ (బోధ అలేఖ్య) విషయంలో డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ ) కఠిన నిర్ణయం తీసుకున్నారు.అలేఖ్య ప్లానర్స్ (బోధ అలేఖ్య) లైసెన్సును 02-01-2026 తేదీన డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ ) రద్దు చేసినట్లు నందిగామ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.=శీఎ. చీశీ. 19022(33)/47/2025-=జీఱ=, తేదీ: 03-11-2025 ప్రకారం, అలేఖ్య ప్లానర్స్‌తో పాటు సి.హెచ్.జి.వి. ప్రవీణ్, పి.వి. ప్రసాద్ లైసెన్సులను కూడా డీటీసీపీ రద్దు చేసినట్లు వెల్లడించారు.వారి లైసెన్స్ రద్దు కావడంతో, నందిగామ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో బిల్డింగ్ అప్రూవల్స్, అలాగే ప్రభుత్వ స్కీమ్స్ అయిన బి .పి .స్ మరియు ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి దరఖాస్తులు చేసుకునే అర్హత వీరికి లేదని టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు.ఒక వేల వీరు ఇతరుల లైసెన్సులను వినియోగించిన లేదా వేరే జ్యూరిస్డిక్షన్‌కు చెందిన వ్యక్తుల లైసెన్సు ద్వారా ప్రజలను మోసం చేసి ఫైల్స్ సమర్పించినట్లయితే క్రిమినల్ కేసు మరియు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి మధ్యవర్తుల మాటలు నమ్మకుండా, బిల్డింగ్ అనుమతులు లేదా బి .పి .స్ / శ్రీ.రు. స్. సమాచారం కోసం నేరుగా నందిగామ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.




# అందరికీ సుపరిచితుడు

### అదృష్టం కోసం ఎదురుచూపు..వైసిపి అభివృద్ధికి ఏనలేని కృషి
### వెల్డింగ్ షాపు నుండి ఇంజనీరింగ్ వర్క్ వరకు
### గ్రామంలో ప్రజలకు రైతులకు సేవలు..ఖాన్ ఇంజనీరింగ్ సర్వర్ ఖాన్


**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 06 సంక్షేమ సాక్షి:** కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గం లోని వైసిపి మైనార్టీ యువ నాయకుడు చిప్పగిరి మండల కేంద్రంలో వెల్డింగ్ షాపు నుండి ప్రస్తుతం ఇంజనీరింగ్ వర్క్ వరకు ప్రజలకు అంచలం చెలుగా సేవలందించిన ఖాన్ ఇంజనీరింగ్ సర్వర్ ఖాన్ చిప్పగిరిలో అందరికీ సుపరిచితుడు, తను ఒక అవకాశం కోసం మరింత బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని అదృష్టం కోసం ఎదురుచూస్తున్నట్లు చిప్పగిరి గ్రామస్తులు మంగళవారం సంక్షేమ సాక్షి తో పేర్కొన్నారు. చిప్పగిరి గ్రామానికి చెందిన ముట్టాలు బాబు, కుమారుడు సర్వర్ ఖాన్ మొదటి నుండి చిప్పగిరి మంచినీటి కొళాయి సమీపంలో గ్రామం మధ్యలో పంచర్ షాప్ నుండి వెల్డింగ్ షాపు తర్వాత ఇంజనీరింగ్ వరకు అంచలంచలుగా గ్రామస్థులకు రైతులకు సేవలందిస్తూ సర్వర్ ఖాన్, (ముట్టాల్ బాబు) సేవలు చిప్పగిరిలో హర్షించే విధంగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. వెల్డింగ్ షాప్ ద్వారా మొదలైన సేవలు ఇంజనీరింగ్ వర్క్ వరకు అలాగే గ్రామానికి గ్రామ సర్పంచ్ అవకాశం వస్తే గెలుపొంది, ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా సర్వరా?న్ అందరివాడు, గ్రామంలో అందరికోసం రాత్రింబగళ్లు కష్టించి రైతులు ఎప్పుడు పిలిచినా చిన్న పిల్ల వాడి మాదిరిగా వచ్చి ట్రాక్టర్లకు రిపేరులు, పంచర్లు, రైతులకు సబ్సిడీ ఎద్దుల బండి తయారీ వంటి రకరకాల సేవలను అందించి చిప్పగిరిలోనే కాక చిప్పగిరి మండలంలోనూ ఆలూరు నియోజకవర్గం లోని సర్వర్.ఖాన్ అంటే అందరివాడు అనే విధంగా పేరు తండ్రి ముట్టాల బాబు సహకారంతో గ్రామంలో సంపాదించారు. ఇలాంటి వ్యక్తి యువకుడిని గ్రామానికి ఒక అవకాశం కల్పించి ప్రజా ప్రతినిధులు చేస్తే మరింత గ్రామం అభివృద్ధి చేసే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చిప్పగిరి నుండి ఎమ్మెల్యే సహకారంతో సర్పంచ్ గా పోటీల్లో ఉంటాడా, లేక మైనార్టీ కింద ఇంకా వేరే వాటికి ఏమైనా పోటీల్లో ఉంటాడా అని ప్రతి ఒక్కరినూట నాన్పిడి. ఈ నేపథ్యంలో సర్వర్ ఖాన్ అదృష్టం ఏవిధంగా ఉందో తెలియాలంటే వేచి చూడక తప్పదు.



## గీతాంజలి విద్యార్థిని రమ్య శ్రీ...
# ప్రతిభకు ప్రశంసలు

### విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి
### భాకరాపేట కరెస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి

**చిన్నగొట్టిగల్లు జనవరి 06 సంక్షేమ సాక్షి :** విజ్ఞానం ఎక్కడ ఉంటుందో అక్కడ విజేతలు ఉంటారని భాకరాపేట గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి అన్నారు. తిరుపతి ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ హై స్కూల్ లోఇటీవల నిర్వహించిన మోటివేషన్ అండ్ మ్యాథ్స్ క్విజ్ జిల్లా స్థాయి పోటీలలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అయితే భాకరాపేట గీతాంజలి పాఠశాల పదో తరగతి విద్యార్థిని రమ్య శ్రీ తనకున్న అపారమైన ప్రజ్ఞతో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యను సాధించినప్పుడే విజ్ఞానం ప్రతిధ్వనిస్తుందని అన్నారు. క్రమశిక్షణ,నైతిక విలువలతో కూడిన విద్యను సాధించిన వారు సమాజ సేవలో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. గీతాంజలి పాఠశాల విద్యార్థిని రమ్య శ్రీ ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు పట్ల పాఠశాల యాజమాన్యం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ,అంకిత భావానికి కృతజ్ఞతలు తెలిపారు.చైర్మన్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ విద్యను సాధించినప్పుడే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందన్నారు.అలాంటి విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు వెల్లడించారు.అవార్డు గ్రహీత రమ్యశ్రీ మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీలలో తనకు ఫస్ట్ ప్రైజ్ రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.తమ పాఠశాల ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సహం, పట్టుదలే తనలో స్ఫూర్తిని నింపిందన్నారు.అనంతరం రమ్యశ్రీకి పలువురు అభినందనలు తెలిపారు.



## సంక్రాంతి సందర్భంగా...
# ముగ్గుల పోటీలు

### గెలుపొందిన వారికి ఆకర్షణ ఏమైనా బహుమానం

**ఆలూరు (రూరల్) జనవరి 06 సంక్షేమ సాక్షి:** రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు చిన్నారులకు ప్రత్యేకంగా ఈనెల 9వ తేదీన శుక్రవారం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆదోని అవోపా,వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, మరియు వామ్ వారిచే సంక్రాంతి ముగ్గుల పోటీలను ఈనెల9వతేదీన ఆదోనిలోని గట్టు మల్లయ్య శెట్టి ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులు విడివిడిగా తమ పేర్లను ఈనెల 7 తేదీ లోపల 98494 78178 ఫోన్ చేసైనా నమోదు చేసుకోవాలన్నారు. ఇందులో పాల్గొని విజేతలైన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పొందిన వారికి డాక్టర్ రంజిత్ కుమార్ రంజిత్ కుమార్ డెంటల్ క్లినిక్, ఒకదారు శ్రీనాథ్ గుట్ట రాయల్ ట్రేడర్స్, యాదగిరి వెంకటేశ్వర్లు మరియు నగరగంటి వెంకటేష్ బాబుల సౌజన్యంతో బహుమతులను ప్రధానం చేస్తున్నామన్నారు. కావున ఈ అవకాశాన్ని పట్టణంలోని మహిళలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# రోడ్డు భద్రతపై అవగాహనఉంటేనే ప్రమాదాలు ఆపవచ్చు

### సెక్యూరిటీ మేనేజర్ఉమామహేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లాబ్యూరో జనవరి 06 సంక్షేమ సాక్షి :** జిల్లా లోని పరిధిలోని అనాసాగరం నుండి భవానిపురం వరకురోడ్డు భద్రతపై అవగాహన సదస్సు రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని సెక్యూరిటీ మేనేజర్ ఉమామహేశ్వరరావు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అయిన అధిక వేగం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనల పాటించకపోవడంపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో వాహనదారులకు స్పష్టంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, భద్రతా నియమాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమం అందరిలోనూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథన్ని పెంపొందిం చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ మేనేజర్ ఉమామహేశ్వరరావు. సీఎంఓ రాజారావు మేనేజర్ జయప్రకాష్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు ఎన్.హెచ్. 65 నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక
బుధవారం 07 జనవరి, 2026

## ఎమ్మెల్యే విరుపాక్షని పరామర్శించిన
# మండల వైసీపీ నాయకులు

**హొళగుంద జనవరి 6 సంక్షేమ సాక్షి:** గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ లో మోకాలి శస్త్ర ఆపరేషన్ చేసుకుని విరామం పొందుతున్న





ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షని మంగళవారం మండలంలోని వైకాపా మండల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్ష మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగనన్న ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారని, ఇందుకు కార్యకర్తలందరూ పార్టీ కోసం కష్ట పడి పని చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు మరువదని వారు తెలియజేశారు. అనంతరం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్ష దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీఉల్ల,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్_ గిరి, శేషన్న, లక్ష్మణ్, మంజునాయక్, గర్జప్ప, రవి, కాళింగ ,యంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న
# మట్టిని తొలగించాలి

**ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**డి.ఎల్.డి.వో కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి, యువజన సంఘం నాయకులు**

**దేవనకొండ జనవరి 06 సంక్షేమ సాక్షి:** మండల కేంద్రమైన దేవనకొండ నందు స్టేట్



బ్యాంకు నుండి భారత్ పెట్రోల్ బంకు వరకు ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న మట్టిని తొలగిం చాలని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి _. భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజ నేయులు లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మరియు ఎంపీడీవోను కలసి విద్యార్థి యువజన సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన దేవనకొండ ప్రధాన రహదారులపైన ఇరువైపులా మట్టి ఉన్నందువల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కర్నూల్ రోడ్ లో ప్రధాన రహదారిపై భారత్ పెట్రోల్ బంక్ వరకు రాకపోకలకు ముళ్ళకంపలు ఉండడం వలన వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. అలాగే దేవనకొండ లోని ప్రధాన రహదారిపై ఇరువైపుల ఉన్న మట్టిని, ముళ్లకంపలను తొలగించి వాహనదారులకు ప్రయాణికులకు ఉన్న ఇబ్బందులు తొలగించాలని విద్యార్థి, యువజన సంఘాలుగా కోరారు. అనంతరం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మరియు ఎంపీడీవో లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరాంజి, శంకర్, బాషా, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలను...
# ప్రైవేట్ హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేస్తాం

**కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**

**కాకినాడ బ్యూరో జనవరి 06సంక్షేమ సాక్షి:** ప్రభుత్వ సంక్షమ వసతి గృహాలను ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం





ప్రత్యేక చర్యలు చేపడుతోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వన మాడి వెంకటేశ్వరరావు తెలిపా రు. మంగళవారం కాకినాడ నగరంలోని జగన్నాధపురంలో గల ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం నెం.1, శివాలయం వద్ద నెం 2 వసతి గృహం, డైరీఫార్మ్ సెంటర్ వద్ద ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం మరియు పిఆర్ ప్రభుత్వ కళాశాల నందు కళాశాల వసతి గృహంను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇంజనీరింగ్ అధికారులు, బీసీ సంక్షమ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నెలకొన్న సమస్యలు శిధిలావస్థకు చేరుకున్న భవన పరిస్థితిని ఆయన క్షణ్ణంగా పరిశీలించారు. వసతి గృహంలో ఎదురవుతున్న సమస్యలను వార్డెన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినీల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనంలోనే విద్యార్థినీలు ఉన్నారని ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరుకుందని ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వసతి గృహానికి నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని బాలికల వసతి గృహం నెంబర్ 2 సంబంధించి నూతన గృహంలో విద్యార్థినిలకు అన్ని మౌలిక సదుపాయాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా డైరీ ఫారం సెంటర్ నందు ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు కూడా విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నదని వీటి యందు కూడా అన్ని మౌలిక సదుపాయాలు అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా పిఆర్ ప్రభుత్వ కళాశాల నందు కళాశాల వసతి గృహం నందు దాతల సహాయముతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ వసతి గృహాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. విద్యార్థినీలకు అనుకూలమైన సురక్షతమైన మంచి వాతావరణంలో ఉండే విధంగా నూతన వసతి గృహాలను నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంక్షమ శాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఎబీసీ డబ్ల్యుఓ రామకృష్ణ, వసతి గృహ వార్డెన్ ఫ్లోరెన్స్, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మచ్చారావు, డీఈ ఆదినారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఓమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాకర్ల పై తప్పుడు ఆరోపణలు సమంజసం కాదు

**: జనసేన నేత భోగినేని కాశీరావు**

**సీతారామపురం జనవరి 6 సంక్షేమ సాక్షి :** ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పై ఇటీవల నియోజకవర్గానికి చెందిన ఓ మహిళ చేసిన ఆరోపణలు వాస్తవానికి విరుద్ధంగా ఉందని అలాంటి నిందలు వేయడం సబబు కాదని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై బురదజల్లే ప్రయత్నం జరుగుతుందని నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు బోగినేని కాశీ రావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి కి ప్రతినిధిగా ఉదయగిరి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ శ్రాయ శక్తులా పనిచేస్తున్న వ్యక్తి మీద నిందలు వేయడం సబబు కాదన్నారు. వీలయితే అండగా వుండి ఉదయగిరి అభివృద్ధికి పాటుపడాలి తప్ప ఇలాంటి నిందలు వేసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసి ఉదయగిరి అభివృద్ధికి ఆటంకం కాకూడదన్నారు. ప్రతిపక్షలు, కొందరు గిట్టని వ్యక్తులు కొందరు మహిళలను అడ్డుపెట్టుకొని చేస్తున్న దుర్మార్గపు రాజకీయ చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నార న్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు మహిళలంటే ఎంతో గౌరవం అని, అన్నీ రంగాలలో మహిళలను అభివృద్ధి చేయాలనే సంకల్పం , మహిళలు ఆర్థికంగా సామాజికంగా గౌరవంగా సమాజంలో బ్రతికేందుకు ఎన్నో ప్రోత్సాహకాలను



అందిస్తూ గౌరవాన్ని పొందుతున్నారన్నారు. ఇటువంటి చర్యల వల్ల ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై ఉన్న గౌరవాన్ని మంచి అభిప్రాయాన్ని చెరపలేరన్నారు. ఇటువంటి నిరాధారమైన తప్పుడు ప్రచారాలను చేపిస్తూ ఆయన ప్రతిష్టను భంగపరిచే కార్యక్రమాలు చేస్తున్న వారికి కాలమే సరైన బుద్ధి చెబుతుంది. కూటమి నాయకులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు, ఉదయగిరి అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉన్నారన్నారు.

# జిల్లా ఇంటర్ విద్యాధికారిగా కేశవరావు

**కాకినాడ బ్యూరో జనవరి 06సంక్షేమ సాక్షి :** కాకినాడలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారిగా (డిఐఇఒ) వి. కేశవరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కేశవరావు



పిఠాపురంలోని ఆర్ఆర్బిహెచ్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పిఆర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న కార్యాలయంలో డిఐఇఒ గా బాధ్యతలు చేపట్టారు. కేశవరావు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా ఆయన సుమారు 36 ఏళ్ల క్రితం ఈ వృత్తిలో ప్రవేశించారు. ఆ తర్వాత వివిధ చోట్ల ఆయన విధులు నిర్వహించారు. కిర్లంపూడి ఎంఈఓగా నిడదవోలు కళాశాల ప్రిన్సిపల్ గాను పనిచేశారు. 2019- 20లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అప్పటి సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. అంతకుముందు ఆయన కాకినాడ పిఆర్ కళాశాలకు వృత్తి విద్యా కళాశాలకు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. హయాంలో ఎస్ఆర్ ఎంటి సంస్థ వద్ద నుండి సుమారు 30 లక్షలు నిధులను సేకరించి వృత్తివిద్య కళాశాల భవనాన్ని నిర్మించారు. అలాగే ఓఎన్జిసి సంస్థ సహకారంతో పది లక్షల రూపాయలతో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్లను నిర్మాణం చేయించారు. నిరంతరం విద్యార్థులకు విద్య అందించేందుకు అక్కడ సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కేశవరావు వివిధ రకాలుగా కృషి చేసేవారు. కేశవరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అతనికి కళాశాల అధ్యా పకులు, స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు కలిసి అభినందనలు తెలిపారు.

## పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం పనులపై
# ఎస్వీ మోహన్ రెడ్డి పరిశీలన

**కర్నూలు జనవరి 06 సంక్షేమ సాక్షి :** పోతిరెడ్డిపాడు సమీపంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం (పోతిరెడ్డిపాడు) పనులను వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు





కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను క్షత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, పనులు ఎందుకు నిలిచిపోయాయో సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా నిలిచిపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఎత్తిపోతల పథకం పూర్తి అయితే కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల రైతులకు శాశ్వత సాగునీటి భద్రత లభిస్తుందని, లక్షలాది ఎకరాలకు నీరు అందే అవకాశముందని తెలిపారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత నిధుల విడుదల లేకపోవడం, పనుల పర్యవేక్షణ లోపించడం వల్ల ఈ కీలక ప్రాజెక్టు అర్ధాంతరంగా నిలిచిపోయిందని విమర్శించారు. రాయలసీమ ప్రజల హక్కైన సాగునీటిని విస్మరించడం అన్యాయమని, వెంటనే పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పనులను పునఃప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేసి రాయలసీమకు నీటి భద్రత కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,స్థానిక ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి జనసేన పార్టీ నిరంతర కృషి

**వేలంగి కల్వరి ప్రార్థన మందిరం సంఘ సభ్యులకు దుప్పట్లు పంపిణీ చేసిన జనసేన నేత కోన సతీష్**

**శంఖవరం జనవరి 06 సంక్షేమ సాక్షి:** గిరిజనుల అభివృద్ధికి జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని శంఖవరం మండలం జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి,గొంది కొత్తపల్లి గ్రామ





నాయకులు కోన సతీష్ అన్నారు. మండలంలోని వేలంగి గ్రామంలో గల కల్వరి ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరంలో భాగంగా మొదటి ఆదివారం స్టార్ లైట్ పౌండేషన్ ఆధ్వర్యంలో కల్వరి ప్రార్థన మందిరం సంఘ సభ్యులకు సుమారు 100 మందికి శంఖవరం మండలం జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, గొంది కొత్తపల్లి గ్రామ నాయకులు కోన సతీష్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గిరిజనుల పక్షన పోరాడుతున్నారని, పెద్ద మల్లాపురం గ్రామాన్ని ఐటిడిఏ లో కలపడానికి ప్రధాన పాత్ర పోషించారని, మండలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సహాయ సహకారాలు అందించడం జరిగిందని, గతంలో పెద్ద మల్లాపురం శంఖవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు అందించానని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని రాబోయే రోజుల్లో మండలంలో అనేక సేవ కార్యక్రమాలు చేపడతానని అన్నారు. అనంతరం కల్వరి ప్రార్థన మందిరం సంఘ కాపరి యు మోషెరాజు మాట్లాడుతూ, కలవరి ప్రార్థన మందిరం సంఘ సభ్యులకు దుప్పట్లు అందించిన కోన సతీష్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉన్నతమైన పదవులను ఆకాంక్షంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టార్ లైట్ ఫౌండేషన్ సభ్యులు గునపర్తి అపురూప్, బత్తిన తాతాజీ, తదితరులు భార్య సంఖ్యలో కలవరి ప్రార్థన మందిరం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాకినాడలో 9న డిప్యూటీ సీఎం పర్యటన

**ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ**

**కాకినాడ బ్యూరో జనవరి 06 సంక్షేమ సాక్షి :** ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడలో నిర్వహించనున్న పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను






కాకినాడ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పరిశీలించారు. కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లపై రిజర్వ్ ఇన్స్పెక్టర్ మూర్తితో ఇంచార్జ్ కమిషనర్ చర్చించారు. అనంతరం రమణయ్యపేట మార్కెట్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ను ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ సందర్శించారు. అక్కడ అల్పాహారం స్వీకరిస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యత, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫీడ్బ్యాక్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షమ వసతి గృహాలు చక్కగా పనిచేయాలి

**విద్యార్థుల చదువు-ఆరోగ్యం పై శ్రద్ద పెట్టండి..100% ఉత్తీర్ణత సాధించాలి**

**సిబ్బంది ఉద్యోగం చేసే ప్రదేశం లో నివాసం ఉండాలి...ఎస్.సత్య నారాయణ, బి.సి.వెల్ఫేర్ ఎక్స్-అఫీషియో కార్యదర్శి**

**కర్నూలు జనవరి 06 సంక్షేమ సాక్షి:** సంక్షమ వసతి గృహాలు చక్కగా పనిచేయాలి అని విద్యార్థుల చదువు ,ఆరోగ్యం పై శ్రద్ద పెట్టాలని బి.సి.వెల్ఫేర్ శాఖ ఎక్స్-అఫీషియో కార్యదర్శి ఎస్.సత్య నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం సునయన ఆడిటోరియం లో అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల హెచ్డబ్ల్యూఓలు, ఏబీసీడబ్ల్యూఓలు, డీబీసీడబ్ల్యూ ఈఓలు మరియు ఎంజేపిఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ ప్రిన్సిపాళ్ల అవగాహనా కార్యక్రమాన్ని బి.సి.వెల్ఫేర్ ఎక్స్-అఫీషియో కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూసంక్షమ వసతి గృహాలు ముఖ్యమంత్రి ఆశించిన విధంగా చక్కగా పనిచేయాలన్నారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం పై శ్రద్ద పెట్టాలని, మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. స్టడీ అవర్స్ ను 100 రోజులు పూర్తిగా వినియోగించుకొని, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఉద్యోగం చేసే ప్రదేశం లో నివాసం ఉండాలన్నారు.. పేరెంట్స్, టీచర్స్, వార్డెన్స్ తో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కరించాలని సెక్రటరీ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య విషయంపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించాలని , మెడికల్ సీట్లు సాధించాలని, ఆ మేరకు విద్యార్థులను ప్రిపేర్ చేయాలని,




క్రీడల విషయంలో ప్రోత్సాహకాలు అందించాలని ఆదేశించారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చే ఫీడ్బ్యాక్ మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా పని చేయాలని సంక్షమ శాఖ అధికారులను ఆదేశించారు. పాజిటివ్ పబ్లిక్ పెర్ఫార్మెన్స్ రిపోర్టులో నాలుగు జిల్లాలు మంచి స్థానం సాధించాలని ఆదేశించారు. ఉత్తీర్ణతలో 100% సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న మౌలిక వసతులు మరియు విద్యార్థుల పెర్ఫార్మెన్స్ పై వార్డెన్ ల తో విచారించారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతము ఎక్కువ సాధించిన వార్డెన్లతో వారు చేస్తున్న విధానాలు అడిగి తెలుసుకుని, మిగిలిన వారు కూడా ఆ విధంగా చేయాలని ఆదేశించారు.. సీ- గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏ- గ్రేడ్ కి తీసుకొని రావాలని ఆదేశించారు. హాస్టల్ లో దోమలు రాకుండా మరియు మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నా మని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ హాస్టల్స్ సెక్రటరీ మాధవి లత మాట్లాడుతూ... మీ పరిధిలోని హాస్టల్లో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, మంచి ఆహారం అందించాలని పరిశుభ్రంగా ఉండే చర్యలు చేపట్టాలనిక్రింది స్థాయిలో ఉన్న విద్యార్థులను బాగా చదివేలాగా చర్యలు తీసుకోవాలని పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో 100% ఉత్తీర్ణత సాధించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు జిల్లాలలో ఉత్తీర్ణత శాతం బాగా పెరగాలని అధికారులు పిల్లల చదువుకునే సమయంలో వసతి గృహాలలో పర్యవేక్షణ జరపాలని, వారి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు సైక్రియాటిస్ట్ సలీం భాష విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగించే చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి , నాలుగు జిల్లాల బీసీ వెల్ఫేర్ అధికారులు ప్రసూన కర్నూలు ,కుష్బూ కొఠారి అనంతపురం ,జగ్గయ్య నంద్యాల , రాజేంద్ర కుమార్ రెడ్డి సత్యసాయి , మహాత్మ జ్యోతిబాపూలే సంక్షమ వసతి గృహాల ప్రిన్సిపాల్ లు ,సహాయ బీసీ వెల్ఫేర్ అధికారులు , వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో భారీ జాబ్ మేళా

### 100 మంది యువతకు ఉద్యోగ నియమాక పత్రాలు అందజేత

**రైల్వేకోడూరు జనవరి 06 సంక్షేమ సాక్షి:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కోడూరులో టిడిపి పంతగాని నరసింహ ప్రసాద్





కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. మహర్షి అభ్యుదయ సేవా సంస్థ (పీూూా) సహకారంతో సూరి నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.??ప్రముఖ మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ 'నియోలింక్ష భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ మేళాకు నియోజకవర్గ నలుమూలల నుండి సుమారు 200 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరిచిన 100 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు.ఎంపికైన అభ్యర్థులకు పంతగాని నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

**ప్యాకింగ్ ఆపరేటర్ మరియు మెటీరియల్ హ్యాండ్లర్...** నెలకు రూ. 14,000 నుండి రూ. 25,000 వరకు (గ్రాఫీ మరియు జుూ× సౌకర్యాలతో కలిపి) 19 ఏళ్ల నుండి 30 ఏళ్ల లోపు వారు ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలతో సంప్రదింపులు జరిపి, స్థానిక యువతకు మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.యువత తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహర్షి అభ్యుదయ సేవా సంస్థ ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### దగదర్తి విమానాశ్రయ భూముల్లో భూములు కోల్పోతున్న

# రైతులకు నష్ట పరిహారం రెట్టింపు ఇవ్వాలి

**కావలి /దగదర్తి జనవరి06సంక్షేమ సాక్షి:** మండలం దామవరంకు చెందిన విమానాశ్రయం భూముల్లో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం రెట్టింపు



ఇవ్వాలనిసూరపనేని సుదాకర్ తెలిపారు. ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌డిఓకి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 2013 భూపరిహార చట్టం కింద భూ నష్టపరిహారం ఇస్తున్నారని తెలిపారు. ఎకరాకు 13లక్షలు చెప్పడం అన్యాయం అన్నారు. రైతుల పట్టా భూములకు ఇచ్చేనట్టే 25 లక్షల రూపాయిలు ప్రతి ఎకరాకి ఇవ్వాలని 2016లో విమానాశ్రయ భూములకు ఇచ్చిన పరిహారం ఆ ప్రాతిపదికన ఇవ్వకుండా 2026 రేట్లు ప్రకారం ఇవ్వాలని తెలిపారు.ప్రతి కుటుంబంలో చదువుకొని అర్హత కలిగిన విద్యార్థులకు ఉద్యోగం ఇవ్వాలని పరిహారం రెట్టింపు ఇవ్వాలని, బ్రోకర్ల బెడద తగ్గించాలని కోరారు.ఈవిషయంపై ఆర్‌డిఓకి వినతిపత్రం ఇవ్వగా ఆర్‌డిఓ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళి గ్రామ సభ పెట్టి అందరికి న్యాయం చేస్తామని బ్రోకర్ల బెడద లేకుండా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ప్రస్తుత రెట్ల ప్రకారం భూపరిహారం ఇవ్వాలని ఎస్‌సి ఎస్‌టిలకు సంబంధించిన భూములకు నష్టపరిహారం రెట్టింపు ఇవ్వాలని కోరారు.300మంది రైతులు పాల్గొన్నారు. శ్రీనివాసులు రెడ్డి, చంద్ర, బి వెంకయ్య, మాలేపాటి గణేష్ నాయుడు, మక్కినేని వెంకయ్య, నెల్లూరు రమణారెడ్డి, జె శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీయూడబ్ల్యూజే యూనియన్‌ని

# బలోపేతం చేద్దాం

### ఏపియుడ్యూజే తాలుకా అధ్యక్షులు జయరాజు

**మంత్రాలయం జనవరి 06 సంక్షేమ సాక్షి :** ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ని అందరూ కలిసి బలోపేతం చేద్దామని ఏపీయూడబ్ల్యూజే తాలూకా నియోజకవర్గ అధ్యక్షులు



వగరూరు జయరాజ్ జిల్లా, ఉపాధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాల యంలోని రివేరా ఇన్ వసతి గృహంలో ఏపీయు డబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు వీరశేఖర్ శెట్టి , ప్రధాన కార్యదర్శి హుస్సేని , కోశాధికారి పటాన్ సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణ ఆచార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏపీడబ్ల్యూజే నూతన మండల కమిటీ ఏర్పాటు కు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ఏపీయుడబ్ల్యూజే ను బలోపేతం చేసేందుకు ప్రతి జర్నలిస్టు కృషిచేయాలన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టు ఇంటి స్థలాలు, ప్రెస్ క్లబ్, అక్రిడేషన్, హెల్త్ కార్డులు వంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఫిబ్రవరి నెలలో విజయవాడలో జరిగే 11వ ఐజేయు ప్లీనరీ సమావేశాన్ని అందరూ కలిసి విజయవంతం చేద్దాం అన్నారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఏపీయుడబ్ల్యూజే మండల గౌరవ అధ్యక్షులుగా కే రానోజీరావు, మండల అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా బూదురు నాగరాజు, కోశాధికారిగా రామస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాం, ఉపాధ్యక్షులుగా వెంకట్, ఈరన్న, మహబూబ్, వీరేష్ ,సహాయ కార్యదర్శిలుగా భీమరాయ, ప్రకాష్ రెడ్డి కంతం నరసింహులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన కమిటీ సభ్యులకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తాలుకా ఉపాధ్యక్షులు గోవిందు , శ్రీ రాములు,కోసిగి మండల అధ్యక్షులు షబ్బీర్ కౌతాళం మండల అధ్యక్షులు అంజిని కార్యవర్గ సభ్యులు రవి,రామంజి, కప్పన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ ఉత్తమ గుర్తింపు

**హొళగుంద జనవరి 06 సంక్షేమ సాక్షి:** తెలుగుదేశం పార్టీ లో కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ ఉత్తమ గుర్తింపునిస్తుందని ఇందులో భాగంగానే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి సర్వే లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని బూత్ నెంబర్ 40 ఇంచార్జి శాలిఅమాన్ను, అలాగే ఎల్లార్తి గ్రామంలోని టి.చిదానంద ను మండలంలోని మొదటి స్థానం పార్టీకి పనిచేసిన కార్యకర్తగా గుర్తింపునిచ్చి పార్టీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి వారిని ఘనంగా సత్కరించటం జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అత్యుత్తమ సన్మానం పొందిన టీ.చి దానంద, మరియు శాలి అమాన్ లు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్లతో సాధ్యపడుతుందని, అలాగే ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి పని చేస్తే పార్టీ కచ్చితంగా వారికి గుర్తింపునిస్తుందని వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**వైకుంఠం జ్యోతికి ఘనంగా సన్మానం..** పార్టీలో మైనారిటీల పరంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మైనారిటీ నాయకుడు





అబ్దుల్ సుభాన్ను పార్టీ గుర్తింపునిచ్చి జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుర్తింపునిచ్చినందుకు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు అబ్దుల్ సుభాన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా వైకుంఠం యువసేన ఆలూరు వలి, సలీం, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి దేవాలయానికి కమిటీ హాల్ కేటాయించాలని

# ఎంపీ అంబికా లక్ష్మనారాయణకి వినిత

**బుక్కరాయసముద్రం జనవరి 06 సంక్షేమ సాక్షి:** మండల కేంద్రంలోని శ్రీ హరిహర అయ్యప్ప స్వామి వారికి నూతన కమిటీ హాల్ కేటాయించాలని అనంతపురం ఎంపీ



అంబికా లక్ష్మనారాయణను కలిసి వినత అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు అదేవిధంగా నూతన కమిటీ హాల్ కేటాయించడం వల్ల భక్తులు తీర్థ ప్రసాదాలు , అన్నదాన కార్యక్రమం వంటి పలు కార్యక్రమాలు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మనారాయణ స్పందిస్తూ త్వరలోనే నూతన కమిటీ హాల్ ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

### రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### : ఎమ్మెల్యే జయరాం

#### మార్కెట్ యార్డ్‌లో కందుల కొనుగోలు ప్రారంభం ఉ రైతుల్లో ఆనందం

**గుంతకల్లు ( ఖాజావలి)జనవరి 06 సంక్షేమ సాక్షి :** పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఏపీ మార్క్‌ఫెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని





గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, సోదరుడు నారాయణస్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఆదుకునే ప్రభుత్వం ఉందంటే అది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గతంలో రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షమానికి పెద్దపీట వేస్తూ పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తూ కొనుగోళ్లను చేపడుతోందని తెలిపారు.కందుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ప్రకారం ఒక్క క్వింటాకు రూ.8,000 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గుంతకల్లు మండలంలోని రైతు సోదరులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దళారుల మోసాలకు గురికాకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని కోరారు.అనంతరం కంది రైతులు మాట్లాడుతూ...గతంలో ఎన్నడూ తమ పంటకు సరైన ధర రాలేదని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కందులకు గిట్టుబాటు ధర లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షన నిలబడి మద్దతు ధర కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, అలాగే స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు రైతులంతా రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతు సోదరులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత ఆర్కే రోజా కి లేదు

### జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్

**వేంపల్లె జనవరి 06 సంక్షేమ సాక్షి:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, జన సైనికులను మరియు వీర మహిళలను ఘాటయిన పదజాలం తో మాజీ మంత్రి రోజా విమర్శించడం



తగదని పులివెందుల జన సేన సీనియర్ నాయకుడు దాసరి రవిశంకర్ మండి పడ్డారు. 21 కి 21 సీట్స్ తెచ్చుకొని 100% స్ట్రైకింగ్ రేట్ తో రాష్ట్రం లో తన ముద్ర తో ముందుకు వెళ్తూ దేశం లోనే మచ్చ లేని, అవినీతి లేని నాయకులు, యూత్ కు ఆదర్శ నాయకులు గౌరవ పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి నీకు ఉందా రోజా అంటూ ప్రశ్నించారు. ? ఇలా పవన్ ని, జన సైనికులను, వీర మహిళల ను అవమాన పరిచే విధంగా ఇంకోసారి అదుపు లేకుండా నోరు పారేసుకుంటే జనసైనికులు, వీర మహిళలతో నిన్ను, నీ ఇంటిని ముట్టడించి ఆయనకు నీతో క్షమాపణ చెప్పిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకుడు గోసల ఆంజనేయులు, నరసింహా రెడ్డి , చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ అంశాలపై రాష్ట్ర స్థాయి

# వీడియో కాన్ఫరెన్స్

#### రీ సర్వే సమస్యల పరిష్కారంతో ప్రజలకు మెరుగైన సేవలు - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల జనవరి 06 సంక్షేమ సాక్షి:** రీ ఉసర్వే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.




మంగళవారం విజయవాడ లోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం – పీజీఆర్ఎస్), రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎ్టంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, వెబ్ల్యాండ్ పోర్టింగ్, వాటర్ ట్యాక్స్ తదితర కీలక రెవెన్యూ అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీసీఎల్ఏ ఢ స్పెషల్ సీఎస్ జయలక్ష్మతో కలిసి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) సాయిప్రసాద్ అధ్యక్షత వహించారు. నంద్యాల జిల్లా నుంచి కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రీ సర్వేకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రజలకు మరింత సానుకూల దృక్పథంతో వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెవెన్యూ సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మార్తాటి లక్ష్మయ్య నేత్రదానం


**కావలి జనవరి 06 సంక్షేమ సాక్షి :** పట్టణం లో తుఫాన్ నగర్ కు చెందిన మార్తాటి లక్ష్మయ్య (63) అనారోగ్యంతో మరణించగా, వారి కుమారుడు, ప్రముఖ న్యూస్ ఛానెల్ రిపోర్టర్ అయిన మార్తాటి




రామారావు, రెడ్ క్రాస్ కు సమాచారం ఇచ్చి, వారి నేత్రాలను దానం చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కార్నియా రికవరీ స్పెషలిస్ట్ గోళ్ళ సునీల్ లక్ష్మయ్య కార్నియాలను సేకరించారు. ఈ సందర్బంగా రామారావు మాట్లాడుతూ, ఇది తమ కుటుంబంలో జరిగిన మూడవ నేత్రదానమని పేర్కొన్నారు. కావలి పట్టణంలో నేత్రదానం పట్ల ప్రజలలో అవగాహన పెరగడంలో మీడియా తనవంతు పాత్ర వహించిందని అన్నారు. కళ్ళను కాటికి పంపకుండాకబోధులకు చూపు కల్పిస్తున్నందుకు తమ కుటుంబం గర్విస్తుందని పేర్కొన్నారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 161వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు.

# అధిక వరకట్నం కావాలంటూ భార్య ఆత్మహత్యకు యత్నం..!

**పామిడి జనవరి06 సంక్షేమ సాక్షి :** భర్త తనతో కలిసి ఉండాలంటూ వేడుకున్న భార్య, నిరాకరణతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన పామిడి మండలంలో చోటుచేసుకుంది. మండలానికి చెందిన ఓ మహిళ భర్త తనను పట్టించుకోవడం లేదని వేరుగా ఉంటున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యకు ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది ఈ ఘటనపై సమాచారం అనంతరం కూతురు తండ్రి మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి దాదాపు నా కూతుర్ని అధిక కట్నం తీసుకురావాలని నా అల్లుడు వేదిస్తున్నారు గతంలోని మేము వరకట్నం కింద 30 తులాలు బంగారు 40





లక్షల డబ్బులు నాలుగున్నర లక్ష విలువ చేసే కారును గిఫ్ట్ గా ఇచ్చాము మరలా ఇప్పుడు మా అల్లుడు కుటుంబ సభ్యులు నా కూతురికి కొంచెం ఆరోగ్యం బాగా లేనందున ఎలాగైనా విడాకులు ఇవ్వాలని ఉద్దేశంతో లేనిపోని నిందలు వేసి మాకు మీ కూతురు వద్దని చిత్రహింసలు పెడుతున్నారు ఎంతమంది పెద్ద మనుషులు కూర్చున్న నాకు అవసరం లేదని చెబుతున్నారు ఎలాగైనా నా భర్త నాకు కావాలని ఎర్రగుడి ఉష సుల్తాని కూతురు మంగళవారం ఎదురూరు గ్రామానికి వెళ్లి భర్త దగ్గరికి వెళ్ళింది అక్కడ వారి కుటుంబ సభ్యులు ఇష్టానుసారంగా నా కూతురుపై దాడి చేశారని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా నా కూతురుకి న్యాయం జరిగేటట్లు చూడాలని వేడుకున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా కూచిపూడి దేవేంద్ర
# పుట్టినరోజు వేడుకలు

**ముసునూరు జనవరి 06 సంక్షేమ సాక్షి :** మండలంలోని చెక్కపల్లి సెంటర్ లో మాజీ ఉమ్మడి రాష్ట్ర టి ఎస్ ఎన్ వి సెక్రటరీ కార్యదర్శి కూచిపూడి దేవేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా కూచిపూడి దేవేంద్ర కేక్ కటింగ్ చేశారు. కేక్ కటింగ్ అనంతరం వచ్చినవారికి కేకులు ఛ్హాట్లు బిస్కెట్లు పంపిణీ జరిగింది. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారికి విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.నూజివీడు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు ఏలూరు జిల్లా సెక్రటరీ (హెచ్ ఆర్ ఓ సి సి ) మామిడి శెట్టి సత్తిబాబు, కాటేపల్లి నాగేశ్వరరావు, (మాజీ జెడ్ పి టి సి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిలుకూరి వెంకటేశ్వర రావు, తోట ప్రభాకర్, కంచర్ల సత్యనారాయణ, మాదల వెంకటేశ్వరరావు, ముద్రబోయిన శ్రీనివాసరావు,బలుసు ఫణింద్ర,ఎస్_ వలి, నక్క రాంబాబు,ప్రభుత్వ అధికారులు యార్లగడ్డ శ్రీదేవి ఎడ్యుకేషన్ ఆఫీసర్, పలువురు ఎంపీడీవోలు, ఇండస్ట్రియల్ డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు, ప్రజలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అందరూ కూడా కూచిపూడి దేవేందర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





## పంచాయతీ కార్యాలయంలో
# ఎవరికి వారే యమునా తీరే..!


**నేను చెప్పిందే వినాలంటున్న మేస్త్రి..ఎవరైతే నాకేంటి నా ముందు అందరూ సలాం కొట్టాల్సిందే..?**

**పామిడి జనవరి 06 సంక్షేమ సాక్షి:** ప్రజలకు నిరంతరం పనిచేయాలని ఉద్దేశంతో పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు ఎందుకంటే ప్రతి గ్రామంలో రహదారుల దేవాలయాల దగ్గర విద్యాలయాల దగ్గర చెత్తాచెదారం పడకుండా చేసే బాధ్యత పంచాయతీరాజ్ శాఖ కార్యాలయ అధికారులు బాధ్యత అన్నారు కానీ దీనికి విరుద్ధంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ సిబ్బంది ఎవరికి వారే యమునా తీరలా వ్యవహరిస్తూ ప్రజలను అనారోగ్యాలను బాధలు పడేటట్లు చేస్తున్నారు ఎందుకంటే ఇక్కడ పనిచేసే సిబ్బంది ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని యమునా తీరంలో ఉన్నారు ఎవరైనా ప్రజల మా కాలనీలో మా దేవాలయం దగ్గర చెత్తాచెదారం ఉంది తీసేయండి అని మొరపెట్టుకున్న మేస్త్రి మాత్రం నా దగ్గరకు వచ్చి అడిగితే పంపిస్తా లేకపోతే మీరు ఎవరు అనే విధంగా చెప్పడం గమనార్హం దీనికి కారణం పంచాయితీ మేస్త్రీకి ఎక్కువ ప్రేమ చూపించడము వారికి అనుకూలం ఉన్నవారికి ఇంటి దగ్గరికి వెళ్లి కూడా పని చేస్తారు వారికి అనుకూలం లేకుంటే మీరు ఎవరు మమ్మల్ని అడగడానికి మేము అధికారులమని యదేచ్ఛంగా చెబుతున్నారని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.గతంలో డిప్యూటీ ఎంపీడీవో సెలవు పై వెళ్లడంతో పంచాయతీ కార్యాలయంలో ఎవరికి వారి యమునా తీరంలో వ్యవహరిస్తున్నారు పంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం 40 మందికి పైబడి ఉన్న నడిరోడ్డులో చెత్తాచెదారం ఉంటుంది గత పది రోజుల నుండి ఒక దేవాలయం దగ్గర చెత్తాచెదారం ఉంది రండి మహాప్రభువు అంటున్న పంచాయతీ సిబ్బందికి మాత్రం ఎవరు మొరపెట్టుకున్నా మేము చెప్పిందే వేదం మేము చేసేదే నాదం అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఎవరైనా ఎక్కువ మాట్లాడితే ఇక్కడ మా బంధువులు ఉన్నారు వారితో మీకు తగిన గుణపాఠం చెబుతానని ఒక అధికారి చెప్పడం గమనాభం ఇప్పటికైనా మండల అధికారి చర్యలు తీసుకొని పట్టణ ప్రజలు ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## వైద్య వృత్తిలో నైతికత ముఖ్యం
# డా..చిట్టి నరసమ్మ

**కర్నూలు జనవరి06 సంక్షేమ సాక్షి :** వైద్య వృత్తిలో నైతిక విలువలు ఎంతో ముఖ్యమని రోగి వైద్యుల వద్దకు ఆరోగ్య సమస్య పరిష్కారం కోసం వస్తారని వైద్యం విషయం లో మరియు రోగి సమాచారం విషయాల్లో నైతికత ముఖ్యమని ఏ.డి.యం.ఇ లు కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పటల్ సూపర్డెంట్ లు డ్యా. చిట్టి నరసమ్మ, డా.వెంకటేశ్వర్లులు అన్నారు. వైద్యులు తన కుటుంబ సభ్యులకు ఎంత జాగ్రత్తగా వైద్యం చేస్తామో అది ప్రతి రోగి విషయంలో కూడా చూపాలని రోగికి వైద్య సమాచారం తెలపాలని అన్నారు. మంగళవారం కర్నూలు వైద్య కళాశాలలో పీజీ,సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు ఏం.సి.ఐ నిబంధనల మేరకు "గుడ్ క్లినికల్ ఽ లేబరేటరీ ప్రాక్టీసెస్,ఎథిక్సు గురించి మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో వైద్యులకు ఏప్పటికైనా అండగా నిలిచేది వారి వైద్యం సంబంధించిన రికార్డు లేనని వైద్యానికి సంబంధించిన ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని తెలిపారు. వైద్య వృత్తికి ఇప్పటికీ మంచి విలువ ఉందని అందులో సామాజిక స్పృహ ఉన్న వైద్యులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమము యం.ఏ.యు కో ఆర్డినేటర్,కమ్యూనిటీ మెడిషన్ విభాగాదిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సింధియా శుభప్రద ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేష్, కమ్యూనిటీ మెడిసిన్ సొసైటీ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.




## ఒక కోటి మూడు లక్షల రూపాయల అభివృద్ధి పనులకు
# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

**డోన్ జనవరి 06 సంక్షేమ సాక్షి :** పట్టణంలోని ఎస్సి కొరియర్ గ్రౌండ్లో 9.20 లక్షల రూపాయల వ్యాయాయంతో నిర్మించిన ప్రహరీ గోడ మరియు నీటి సదుపాయాల ఏర్పాటు పనులకు,16వ వార్డు వీడియోస్ కాలనీలో 32.80 లక్షల వ్యాయామంతో చేపట్టనున్న సిసి రోడ్డు మరియు సీసీ కాలువల నిర్మాణ పనులకు,17వ వార్డు త్రివర్ణ కాలనీలో 41 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు మరియు సీసీ కాలువల నిర్మాణాల పనులకు,23వ వార్డు వైఎస్ఆర్ నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు మరియు సీసీ కాలువల నిర్మాణ పనులకు సోమవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను ఐద్వా మహిళ నాయకురాలు షేమిమ్ బేగం ఆధ్వర్యంలో పూలమాల శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ రహదారులు డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని వర్షాకాలంలో నీటి నిలువల ఇబ్బందులను ప్రతి కాలనీలో రహదారి సమస్యలను రానున్న రోజుల్లో పూర్తిగా రూపుమాపుతామని అలాగే డోన్ పట్టణంలో





క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గతంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ స్థలాన్ని మంజూరు చేశారని క్రైస్తవ సమాజ అభివృద్ధికి తమ కుటుంబం ఎప్పుడు సేవ చేయటానికి ముందుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దైవ సేవకుల గౌరవ వేతనం అంశంలో తీసుకున్న నిర్ణయం చరిత్రత్మక నిర్ణయం అని పాస్టర్ల సంక్షమానికి ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్,డోన్ పట్టణ టిడిపి అధ్యక్షుడు టి.ఈ.రాఘవేంద్ర గౌడ్, డోన్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు డోన్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యుడు
# జంగిటి లక్ష్మ నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం

**డోన్ జనవరి 06 సంక్షేమ సాక్షి:** నంద్యాల జిల్లా నూతన డీసీసీ అధ్యక్షునిగా గార్లపాటి మద్దిలేటి స్వామిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంగా మంగళవారం నంద్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి నంద్యాల పార్లమెంట్ మాజీ జిల్లా అధ్యక్షులు, పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి లక్ష్మ నరసింహ యాదవ్‌కు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా గార్లపాటి మద్దిలేటి స్వామి, జంగిటి లక్ష్మ నరసింహ యాదవ్‌ను సాలువాతో పాటు భారీ పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.సామాన్య కార్యకర్తలకు గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీయేఈ కార్యక్రమంలో గార్లపాటి మద్దిలేటి స్వామి మాట్లాడుతూ సామాన్య కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ, ఉన్నత పదవులు అందించే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఈరోజు ఒక సాధారణ కార్యకర్తను అయిన నన్ను నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షునిగా గుర్తించి బాధ్యతలు అప్పగించడం నాకు ఎంతో గర్వకారణం అని అన్నారు.నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పూర్వ వైభవానికి కృషి నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని గార్లపాటి మద్దిలేటి స్వామి స్పష్టం చేశారు.ఈ పదవి తనకు లభించడంలో కీలక పాత్ర పోషించిన ఏఐసీసీ సభ్యుడు జంగిటి లక్ష్మ నరసింహ యాదవ్ అన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా వైసీపీ యువ నాయకుడు
# ప్రశాంత్ పుట్టిన రోజు వేడుకలు

**వేంపల్లె జనవరి 06 సంక్షేమ సాక్షి :** వైసీపీ యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి వేడుకలు వేంపల్లెలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు రహంతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ లోని వృద్ధాశ్రమం నందు అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కోగటం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గండి రోడ్డులోని మదర్ థెరిసా అనాధ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు బెడ్ సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కత్తులూర్ విశ్వనాథ్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలు రాజకీయ నాయకత్వం వైపు
# అడుగులు వేయాలి

**ముస్లిం సమాజం ఐక్యమత్యంగా ఉండాలి**

**రాయదుర్గం మైనారిటీ సెల్ నాయకులు బి ఎమ్ నాదే ఆలి నాదల్**

**రాయదుర్గం జనవరి 06 సంక్షేమ సాక్షి:** రాయదుర్గం మైనారిటీ నాయకులు బి ఎం నాదల్ రాయదుర్గంలో ప్రత్యేకంగా విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలు నాయకత్వం వైపు అడుగులు వేయాలని తద్వారా ముస్లింలకు రావాల్సిన హక్కులను సాధించగలిగే స్తోమత అర్హత, దమాషా ప్రకారం చట్టసభల్లో వెళ్లడానికి దారులు ఏర్పడుతాయని ఆయన పేర్కొన్నారు. మరి ముఖ్యంగా సచ్చార్, శ్రీకృష్ణ, రంగనాథ్ మిశ్రా కమిటీలు వెలువరించిన సూచనలు తీసుకుని ముస్లిం సమాజం ముందుకు అడుగు వేయాలని తద్వారా చదువు పరంగా, రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ముస్లిం సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలో అణగారిన వర్గాల కంటే కూడా ముస్లిం సమాజం వెనుకబడి ఉందని మరి ముఖ్యంగా చదువు పరంగా ముస్లిం యువత వెనకబడి ఉన్నారని ఆయన తెలియజేశారు. ముస్లింలలో నాయకత్వ లోపం చదువుపరంగా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ప్రతి ముస్లిం చదువుకుంటే మిగతా రాజకీయ ఆర్థిక లక్షల పైచిలుకు నాలుగు జిల్లాలు 32 నియోజకవర్గాల్లో ముస్లింల ప్రబల్యం ఎక్కువగా ఉందని ఆయన తెలియజేశారు. మరి ముఖ్యంగా కొన్ని కట్టుబాట్ల వల్ల ముస్లిం సమాజం వెనుకబడిందని ఇప్పుడు ఇప్పుడే ఆకట్టుబాట్లు నుంచి బయటకి వచ్చి నాయకత్వం పై అడుగులు పడుతున్నాయని ఆయన అన్నారు. ఇస్లాం మతానికి సంబంధించి ఎవరైనా చులకనగా మాట్లాడితే హేళన చేస్తే గళం విప్పే ముస్లింలు హక్కుల విషయానికి దగ్గర వస్తే నోళ్లు మూసుకోబోతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ముస్లింలలో మహిళలు నెట్టుకు రావడం చాలా కష్టమని ఎప్పుడైతే ముస్లిం మహిళలు చదువు పరంగా, వ్యాపార పరంగా,రాజకీయంగా రాణిస్తారు ఆనాడే ముస్లిం సమాజం సగం అభివృద్ధి చెందినట్లు అని ముస్లిం సమాజం ఐక్యత మత్యంతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని బి ఎం నాదల్ విలేకరులతో తెలిపారు.



## ర్యాలి గ్రామంలో నానో యూరియా
# డిఏపి వినియోగం పై రైతులకు శిక్షణ

**ఆత్రేయపురం జనవరి 06సంక్షేమ సాక్షి:** ర్యాలీ గ్రామం లో ఆత్మ సాజన్యం తో నానో యూరియా డి ఏ పి వినియోగం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అర లీటర్ నానో యూరియా ఒక బస్తా యూరియా కి సమానంగా పనిచేస్తుంది అని, అన్ని పంటలలో లీటర్ నీటికి 3-4 మి లీ నానో యూరియా కలుపుకుని పిచికారీ చేయనుకుంటే మంచి దిగుబడి వస్తుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట బ్లాక్ ఆత్మ చైర్మన్ జకంపూడి బాలాజీ,కోనసీమ జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ కుడప కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి జె వి పట్టాభి రామయ్య, కొత్తపేట ఆత్మ బ్లాక్ డైరెక్టర్లు బందెల ప్రసాద్, రాధాకృష్ణ, సొసైటీ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరావు,జగన్మోహని కేశవస్వామి ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరావు,పంచాయతీ సెక్రటరీ జె సాయిరామ్ రెడ్డి,టీడీపీ నాయకులు మద్దూరి సుబ్బారావు,పెండం వెంకన్న,జనసేన నాయకులు బందెల గుర్రయ్య,అగ్రికల్చర్ అసిస్టెంట్ శిరీష, అమరగణసాయి పాల్గున్నారు.



# అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను కాపాడాలి

**హొళగుంద జనవరి 06 సంక్షేమ సాక్షి:** మండలంలోని దేవాదాయ శాఖకు చెందిన భూములను కాపాడాలని గ్రామ పెద్దలు ఎస్. పంపాపతి,ఎర్రిస్వామి,దిడ్డి వెంకటేష్, ఎస్.కృష్ణయ్య,డీలర్ అంజి,చలవాది పంపాపతి, తదితరులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఫిర్యాదు తో కూడిన వినతి పత్రాన్ని పోస్టు ద్వారా పంపిస్తున్నామన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయాలకు చెందిన భూముల పరిరక్షణపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే మండల కేంద్రంలో ఇప్పటిదాకా సర్వే నెంబర్ 101లో విస్తీర్ణం 32 ఎకరాల 34 సెంట్లు భూమి రాఘవేంద్ర స్వామి ఆలయ భూమి,సర్వే నెంబర్ 138లో 27ఎకరాల71సెంట్లు,సర్వే నెంబర్ 231 లో 8ఎకరాల89 సెంట్లు,సర్వే నెంబర్ 287 27ఎకరాల90 సెంట్లు మరియు సర్వే నెంబర్ 667 లో 33ఎకరాల 31 సెంట్ల ఆంజనేయ స్వామి ఆలయ భూమి మొత్తం 97 ఎకరాల 81 సెంట్ల భూమి ప్రస్తుతం ఎవరి అధీనములో ఉందో, ఎవరి అక్రమణలో వున్నాయో ఎవ్వరికీ తెలియదని మండిపడ్డారు.దీనికారణంగా దేవాలయానికి ఆదాయం కోల్పోవడమే కాకుండా,భక్తుల మనోభావాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. దేవాలయ భూములను పరిరక్షంచాలని హైకోర్టు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, పై తెలిపిన దేవాలయాల భూమి కాకుండా ఇతర దేవాలయాలకు కూడా చాలా భూమితమ గ్రామంలో కలదని,కావున, దయచేసి ఈ విషయంలో తక్షణమే దేవాదాయ శాఖ జోక్యం చేసుకొని, రెవెన్యూ మరియు దేవాదాయ శాఖ అధికారులతో క్షతస్థాయి విచారణ నిర్వహించి, అక్రమ అక్రమణలను తొలిగించి, దేవాలకు భూములను రక్షంచాలని మరియు దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు యువకులు వీరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



Printed, Edited, Published and Owned by KURUVA SRINUVASULU, Printed at Uttejitha Publications# 48-80 1 U2, Budhwarapet, A.camp, Kurnool-518002, A.P.,
Publeshed from H.No. 91/4-31-3-1B BAAJI NAGAR Kurnool-518006, AP, RNI APTEL/2022/82637,Cell: 9951813334, e-mail : sankshemasaakshi@mail.com